వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 19, నవంబర్ 2024 | 16 పేజీలు




## గ్రూప్-3 పరీక్షకు 2366మంది గైర్హాజరు



16లో.. పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్



# వరంగల్‌పై వరాలజల్లు

2లో..

హనుమకొండ బ్యూరో: ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కొరకు జిల్లా ఎన్నో ఆశలతో ఎదురుచూస్తోంది. అందుకు తగ్గట్టుగానే కోట్ల రూపాయలు జిల్లా పై వరాల జల్లు కురుపించేందుకు ముఖ్య మంత్రి సైతం సిద్ధంగా ఉన్నారు. రెండవ రాజధానిగా ఎంచుకున్న వరంగల్ జిల్లాను అదే స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రూప కల్పనా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంగళవారం దాదాపు 4684.37 కోట్ల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులు ప్రారంభోత్సవాలు శంఖుస్థాపనలు చేయనున్నారు. ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాలా కార్యక్రమానికి అయన హనుమకొండ రానున్న నేపథ్యంలో ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా యంత్రంగంతో పాటు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లాలో గత రెండు రోజుల నుండి మఖామ్ వేసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

- ముఖ్యమంత్రి పర్యటనకు ముస్తాబైన ఓరుగల్లు...
- హనుమకొండ వరంగల్ జిల్లాలో మొత్తం 4684.37 కోట్లతో అభివృద్ధి పనులు
- మరిన్ని కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం
- 90 కోట్లతో కాళోజి కళాక్షేత్రం ప్రారంభం
- అండర్ డ్రైనేజీ వ్యవస్థకు 4170 కోట్లు



# జంగాలపల్లిలో హెల్త్ క్యాంప్ ప్రారంభం...





2లో..

- మూఢనమ్మకాలతో భయభ్రాంతులకు గురికా వద్దన్న డిఎంహెచ్ఓ గోపాల్ రావు
- అర్హతలేని వైద్యంతో ప్రజలు ఇబ్బందులు పడొద్దని సూచన...
- పరిసరాల పరిశుభ్రత పాటించాలని హితవు...





## మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు ఒక్కో సబ్జెక్టు... మధ్యలోనే మైకులు తీసేసిన వైనం..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : హన్మకొండ జిల్లా కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పార్టీ మాజీ మంత్రి, ఎమ్ ఎల్ ఏ లు మెగా ప్రెస్ మీట్ సోమవారం ఉదయం నిర్వహించారు. ఒక్కో ఎమ్ ఎల్ ఏ ఒక్కో సబ్జెక్టు తీసుకొని మాట్లాడారు. ప్రెస్ మీట్ మొత్తం దాదాపు 2 గంటలు కొనసాగడం తో మధ్యలో వీడియో జర్నలిస్టు లు వారి వారి మైకులు తీసుకొని బయటికి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించారు.

16లో..



# వరి కోతకు యంత్రాల కొరత

## ఇబ్బందులు పడుతున్న రైతులు

నర్సంపేట, ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్‌లో వేసిన వరి పొలాలు ప్రస్తుతం చేతికందడంతో వరి పంట కోతకు యంత్రాల కోత విపరీతంగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా నర్సంపేట డివిజన్‌లో అధిక విస్తీర్ణంలో వరి పంట సాగైంది. డివిజన్‌లోని పాఖాల చెరువు క్రింద అధికారికంగా 20వేల ఎకరాలు సాగు కాగా అనాధికారికంగా మరో పదివేల ఎకరాల...



2లో...

# వరంగల్‌పై వరాలజల్లు....

మొదటిపేజీ తరువాయి

పట్టణం అంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ల మరమ్మతులు చేసి పెయింటింగ్స్ వేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు పట్టణం ముస్తాబై ఎదురుచూస్తోంది. ఇప్పటికే దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న గ్రేటర్ వరంగల్ మాస్టర్ ప్లాన్ ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శతాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మామునూర్ ఎయిర్ పోర్ట్ కల నెలవేరబోతోంది. సాంస్కృతిక రంగం ఎప్పటి నుండే వేచి చూస్తున్న కాళోజి కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధం అయింది. నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడ్తు పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ఒకటొకటిగా చర్యలు చేపడుతోంది.

**ముఖ్యమంత్రి 4684.37 కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులు ఇవే...**

**కాళోజి కళాక్షేత్రం ప్రారంభం - 90 కోట్లు**

**నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం - 12 లక్షలు**

**నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రారంభం - 8.30 కోట్లు**

**మున్సిపల్ పరిపాలన భవనం శంఖుస్థాపన - 32.50 కోట్లు**

**అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన - 4170 కోట్లు**

**పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన - 28 కోట్లు**

**వరంగల్ జిల్లా**

**ఇంటర్నల్ రింగ్ రోడ్ శంఖుస్థాపన - 80 కోట్లు**

**వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన - 3 కోట్లు**

**కె ఎం పిపి టౌన్షిప్ ఆర్ %డ% ఆర్ లేఔట్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు శంఖుస్థాపన - 863 ప్లాట్లు, 5 లక్షల ఏ 43.15 కోట్లు**

**ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన - 160.3 కోట్లు**

**పిహెచ్సి , ప్రైమరీ స్కూల్ కె ఎం పిపి టౌన్షిప్ శంకుస్థాపన - 13 కోట్లు**

**రహదారుల అభివృద్ధి - 49.50 కోట్లు**

**పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ - 6.50 కోట్లు**

**మామునూర్ ఏర్పాటుకు మార్గం సుగమం**

ఇందిరాగాంధీ కాలంలో మామునూర్ ఎయిర్పోర్ట్ లో వాయుదూత దిగింది. రెండవ ప్రపంచ యుద్ధంలో ఈ ఎయిర్పోర్ట్ ని వినియోగించుకున్నట్టు చరిత్ర చెబుతోంది. గత ప్రభుత్వాలు మామునూర్ ఏర్పాటుకు ప్రయత్నం చేసినప్పటికీ వివిధ కారణాలతో సాధ్యం కాలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి కృతనృచయంతో ప్రయత్నించి ఎయిర్పోర్ట్ ఏర్పాటును సుగమం చేసారు. ఎయిర్పోర్ట్ కు సంబంధించి హనుమకొండ పర్యటనలో కీలక నిర్ణయాలను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారు.

**ఓరుగల్లు కళల హారం కాళోజి కళాక్షేత్రం:**

**ప్రారంభానికి సిద్దమైన సాంస్కృతిక వేదిక**

సాంస్కృతిక రంగానికి వేదిక సిద్ధమైనది. హనుమకొండలో నిర్మితమైన కాళోజీ కళాక్షేత్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఈ మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ కళాక్షేత్రం 4.20 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 95 కోట్ల వ్యయంతో 1.77 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. ప్రధాన ఆడిటోరియం 1,127 మంది సీటింగ్ సామర్థ్యంతో 4 గ్రీన్ రూములు , ఆడియో సిస్టం తో కూడిన ఒక రిహార్సల్ హాల్ , ఆధునిక వీడియో ప్రొజెక్టర్, స్టేజి లైటింగ్ ఏర్పాటు చేసారు. 3 ఫంక్షన్ లాబీలు , 6 రూములు , కాళోజి ఆర్ట్ గాల్లరీ, 500 కెవిఏ జనరేటర్ , ట్రాన్స్ఫార్మర్ , ఎలివేటర్లు ఏర్పాటు చేసారు. వీల్ చైర్లకు అనుకూలమైన ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు కళాక్షేత్ర ఆవరణలో కాళోజి విగ్రహం, చెట్లు , రెండు ఫౌంటైన్లు, గ్రీనరీ ని అభివృద్ధి చేశారు. అత్యాధునిక ఆడియో-విజువల్ సిస్టమ్‌లతో ఇది సాంస్కృతిక కార్యక్రమాలు, థియేటర్ ప్రదర్శనలు, ఇతర కళారంగ కార్యక్రమాలకు అనువైన వేదికగా మారనుంది. కళాక్షేత్రం ప్రారంభోత్స వానికి ముందుగా కాళోజీ నారాయణరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు. అనంతరం కాళోజీ జీవితం పై చేసిన షార్ట్ ఫిల్మ్ ను ముఖ్యమంత్రి ఆడిటోరియం లో వీక్షించనున్నారు.

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ**

ఇక వరంగల్ పట్టణానికి అండర్ డ్రైనేజీ వ్యవస్థ. హైదరాబాద్ తరవాత వరంగల్ పట్టణం లో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలనీ గతంలో పలుమార్లు ప్రతిపాదనలు వెళ్లాయి. వివిధ కారణాలు వల్ల పనులు కార్యరూపం దాల్చలేదు. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు 4170 కోట్లు మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి పనులకు సంబంధిచి అయన మంగళవారం శంఖుస్థాపన చేయనున్నారు. జిడబ్ల్యుఎంసి పరిధి 408 %ంన .ఎఎ% . కాగా డ్రైనేజీ పైప్ లైన్ పొడవు 3184 .98 %ఎఎ% అంచనా వేశారు. ఈ కార్యక్రమానికి ,ముఖ్యమంత్రి శంకుస్థాపన వేయనున్నారు.

**మూడంతస్థుల మునిసిపల్ పరిపాలన భవనం:**

గ్రేటర్ వరంగల్ కు పరిపాలన మాస్టర్ ప్లాన్ ఆమోదించడం తో పాటు అందుకు తగ్గ హంగు ఆర్భాటం ఉండేలా పరిపాలన భవనం కు 32 .50 కోట్ల తో నిధులు మంజూరి చేశారు. జిల్లాకు ఐకాన్ లాగా నిర్మించేలా ప్రభుత్వం కృత నిశ్చయం తో వుంది. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ భవనం 50 ఏండ్ల క్రితం నిర్మించారు. ఈ భవనాన్ని 50052.18 ఎస్ ఎఫ్ టి లో సెల్లార్, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్ లు నిర్మాణం చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న భావన ప్రాగణంలోనే నూతన భవనాన్ని నిర్మించేందుకు మున్సిపల్ శాఖా సిద్ధమైంది.

**నయీమ్ నగర్ మోరి విస్తరణ:**

వరంగల్ కరీంనగర్ రహదారి పై నయీమ్ నగర్ వద్ద ఉన్న ప్రధా రహదారి పై ఎన్నో ఏళ్లగా వేచి చూస్తున్న మోరి నిర్మాణం పూర్తి అయింది. గతంలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం నాలా విస్తరణ పనులు పూర్తి చేసుకొని బఫర్ జోన్స్ నిర్ధారించుకొని నాలా పనులు పూర్తి చేసుకొని బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తెచ్చంది. దీని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.

**సిద్దమైన ముఖ్యమంత్రి సభా ప్రాగణం:**

హనుమకొండ , ఆర్ట్స్ కళాశాల లో ముఖ్యమంత్రి సభా కార్యక్రమానికి జిల్లా యంత్రంగం అన్ని ఏర్పాట్లు చేసింది. వేదిక సిద్ధం చేయడంతో పాటు షామియానా ఏర్పాటు చేసి కుర్చీలు, ఎల్ ఈ డి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన లైవ్ కావేరజ్ ని ఎల్ ఈ డి స్క్రీన్ పై చూపించనున్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు లక్ష మంది మహిళలు వస్తారని అంచనా వేస్తున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

**పాౖరంభమైన మహిళా శక్తి మేళ :**

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాగణంలో వివిధ జిల్లాలకు సంబందించిన గుర్తింపు పొందిన వస్తువులతో మహిళా శక్తి మేళ ను ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా..సెర్ప్,మెప్మా ద్వారా 20 స్టాల్స్ ఏర్పాటు చేసి ఈ స్టాల్స్ లో దాదాపు 40 రకాల వివిధ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ఈ స్టాల్స్ ను వరంగల్ ఎం పి. కడియం కావ్య , మునిసిపల్ మేయర్ గుండు సుధారాణి, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎం ఎల్ సి బస్వారాజ్ సారయ్య సోమవారం ప్రారంభించారు. హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి ప్రావీణ్య , డా.సత్య శారదా వారి వెంట ఉన్నారు. ఇందులో సెర్ప్ నుండి 28, మెప్మా నుండి 12 రకాల ఉత్పత్తులు ఉన్నాయి. జనగాం జిల్లా కి సంబందించిన పెంబర్తి హస్త కళా వస్తువులు, నారాయణ్ పేట్ నుండి చీరలు, టెర్రకోట జ్యువలేరి , హ్యాండ్లుమ్స్, భూపాలపల్లి నుండి దస్తి పట్టు వస్తువులు, చేర్యాల నుండి నకశి పెయింటింగ్స్, యాద్రాద్రి నుండి పోచంపల్లి , ఇక్కత్ వస్త్రాలు... ఇలా వివిధ జిల్లాలకి చెందిన గుర్తింపు పొందిన ఉత్పత్తులను ఈ స్టాల్స్ లో ప్రదర్శిస్తున్నారు

# జంగాలపల్లిలో హెల్త్ క్యాంప్ ప్రారంభం...



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:**

గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో కూడిన వరుస మరణాలతో జంగాలపల్లి గ్రామం భయం గుప్పెట్లో వణుకుతోంది.పలు వేదికలుగా ఈ గ్రామం పై వివిధ రకాల పుకార్ల షికారులతో ఆ గ్రామ ప్రజలు నిద్రలేని గడిపారు. ఈ ఘటనపై వార్త దినపత్రికలో సోమవారం ప్రచురితమై నఆ ఊళ్లో ప్రాణభయం... కావాలి మంత్రి అభయం... అనే కథనానికి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ స్పందించారు.వారి ఆదేశాలతో ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి జంగాలపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు ఆధ్వర్యంలో జిల్లా మాత సంరక్షణ ఆరోగ్యం మరియు పోషణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ఇంచార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు,సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, వైద్య సిబ్బంది జంగాలపల్లిలో ఏర్పాటుచేసిన వివిధ రకాల వ్యాధులపై అవగాహన సదస్సు,ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు వైద్య బృందంతో వీధి వీధిన తిరిగి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జంగాల పల్లిలో ఇప్పటివరకు జరిగిన మరణాలు దీర్ఘకాలిక వ్యాధులు,వృద్ధాప్యంలోని సహజ మరణాలే అని ,దీనికి ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని, దయ్యాల భూతాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని అపోహ పడవద్దని ప్రజలకు ధైర్యం చెప్పారు.మూఢనమ్మకాలు నమ్మవద్దని, భూత వైద్యం, పసరు వైద్యము తీసుకోవద్దని, క్వాలిఫైడ్ గాని ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల వద్ద చికిత్స తీసుకోకూడదని, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, 30 సంవత్సరాలు పైబడిన వారందరూ, టీబీ, షుగర్ పరీక్షలు చేసుకోవాలని, నిర్ధారణ అయిన వారు బీపీ షుగర్ మందులు వాడాలని, డిఎంహెచ్వో, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్, ఎంఎల్ హెచ్పిఎస్ సూపర్వైజర్స్,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలుతో ర్యాలీని నిర్వహించి,గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటింటికి తిరుగుతూ దోమల లార్వాను గుర్తించి,నీటి నిల్వలను పారబోసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్లోరిన్ చేసిన నీటిని త్రాగాలని ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు.వైద్య సిబ్బంది బాల బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి అక్కడి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, నీటి నిల్వలపై మూతలు పెట్టుకోవాలని, పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. జంగాలపల్లి గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి 180 మందికి వైద్య సేవలు అందించారు. 22 మందికి ములుగు టిహబ్ వారు రక్త నమూనాలను సేకరించినారు. ఈ కార్యక్రమంలో రాయిని గూడెం ఎంఎల్ హెచ్పిఎస్ ఆరోగ్య విస్తరణాధికారి జె. సురేష్, సూపర్వైజర్స్ దేవేందర్, మేరీ,వసంతకుమారి, ఉమారాణి,ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరి కోతకు యంత్రాల కొరత

మొదటిపేజీ తరువాయి

పంట సాగైంది. అదేవిధంగా మాదన్నపేట చెరువు రంగాయచెరువులతో పాటు ఆయా గ్రామాలలో చెరువుల క్రింద వరి పంట అధికంగా సాగైంది. డివిజన్ వ్యాప్తంగా ఆరు మండలాల్లో 61600 ఎకరాలలో వరి సాగు చేశారు. ఈ సంవత్సరం సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించడంతో రైతులు 80 శాతం సన్న ధాన్యానికే ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం 33 రకాల విత్తనాలను సన్నదాన్యంగా ఎంచుకొని రైతులు సాగు చేసినట్లు తెలిపారు. కాగా ఖరీఫ్ మొదలుకొని పంట చేతికందే వరకు ఎన్నో ఇబ్బందులు పడి రైతులు సేద్యం చేయగా ప్రస్తుతం వరి పంట చేతికొచ్చింది. అయితే గతంలో ఎన్నడు లేని విధంగా వరి కోత యంత్రాల కొరత విపరీతంగా ఉండటంతో పంట పొలాలు తారిపోతున్నాయి. దీంతో యంత్రాల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం చెన్నై నుంచి అధిక సంఖ్యలో వరి కోత యంత్రాలు వచ్చేవి. వీటిలో బురదలో కోసే చైన్ యంత్రం గడ్డ పొలాలు కోయడానిక టైర్లతో కూడిన యంత్రాలు వచ్చేవి. అయితే ఈ సంవత్సరం చెన్నై, మదురై, కోదాడ, సూర్యపేట, నల్గొండ జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాల్లో కూడా ఒకేసారి కోతలు రావడం వల్ల ఆ ప్రాంతాల నుంచి యంత్రాలు రావడం ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉంటే పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా వందల సంఖ్యలో యంత్రాలు వచ్చేవి. అలాంటిది అక్కడ కూడా ఇప్పుడే వరి పంట చేతికి రావడంతో అక్కడి నుంచి కూడా యంత్రాలు రావడం లేదు. దీంతో రైతులు తమకు ఎప్పుడు చేతికొస్తుందని వేచిమాస్తున్నారు. దీనికి తోడు రుతుపవనాల మార్పు వల్ల మబ్బులు రావడం ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి. గతంలో కూలీలతో వరి పంట కోసం కుప్పలు పెట్టి కల్లాల్లో వడ్లను సేకరించేవారు. అలాంటిది రైతులు యంత్రాలపై ఆధారపడి అరగంటలోనే పంట చేతికి వచ్చి ఆరబోయడం జరుగుతుంది. ఇలా సుకానికి అలవాటు పడిన రైతులు పూర్తిగా యంత్రాలపై ఆధారపడటం ఒక్క ఎత్తు అయితే మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఒకే సమయంలో పంటలు కోతకు రావడం ఇబ్బందిగా మారింది. కొంత మంది వరిపంటను కోసం ధాన్యాన్ని ఆరబెట్టి అమ్ముకోవడానికి ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా డివిజన్‌లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి 71 కొనుగోలు కేంద్రాలకు మంజూరి ఇవ్వగా ఇప్పటి వరకు 52 సెంటర్లలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కొనుగోళ్లను ఉదృతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సివిల్ సప్లై, రెవిన్యూశాఖ, ఐకేపీ అధికారులతో పాటు రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికి రైతులు మాత్రం యంత్రాల కోసం ఎదురుచూస్తున్నారు. రైతుల అవసరాన్ని ఆసరా చేసుకున్న మధ్య దళారీలు కొంత మంది యంత్రాలు తెచ్చి గతంలో కంటే ఎక్కువ రేటుకు పంట పొలాలు కోస్తూ రైతులను దోచుకుంటున్నారు. చైన్ మిషన్‌కు గంటకు రూ.3500 తీసుకుంటుండగా టైర్ మిషన్‌కు గంటకు రూ.2500 తీసుకుంటున్నారు. దీంతో ఒక్క ఎకరం పంట పొలం కోయాలంటే సుమారు రెండు నుంచి మూడు గంటలు పడుతుంది. దీంతో చైన్ మిషన్‌తో పంట కోస్తే రూపాయలు 12 నుంచి 15వేలు టైర్ మిషన్ అయితే రూపాయలు 10వేల వరకు ఖర్చు వస్తుంది. గతంలో ఎకరా పంట కోయడానికి రూపాయలు ఐదు నుంచి ఆరు వేలు ఖర్చు వస్తే ఈ సారి ఖర్చు రెట్టింపు అవుతుంది. వరి నార్లు మొదలుకొని దుక్కి దున్ని నాటువేసి ఎరువులు, పురుగుమందులు, కలుపు, వరికోత వరకు ఒక ఎకరాకు రైతుకు రూపాయలు 30వేల వరకు ఖర్చు వస్తుంది. ఈ లెక్కన కనీసం రైతుకు గిట్టుబాటు ధర వస్తుందో రాదో అనే బెంగతో ఉన్నారు. ఏదేమైనప్పటికి చేతికందిన పంటను నయానో భయానో అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని రైతులు ఊగిసలాడుతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆరబోసిన ధాన్యాన్ని అధికారులు త్వరితగతిన కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనను రద్దు చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

రంగాయ చెరువు, ఎర్రయ చెరువులను కలిపి రిజర్వాయర్ చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ముంపు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమవారం వారు నల్లబెల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 సంవత్సరంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం, గోవిందాపూర్ శివారులో గల రంగాయ చెరువు ఎర్రయ చెరువులను కలిపి 1 టి.యం.సి, నీటి నిల్వతో రిజర్వాయర్ ప్రాజెక్టు 305 కోట్ల వ్యయంతో నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది. దీని వలన శివారు గ్రామాలైన, పాత గోవిందాపురం, కొత్తగోవిందాపురం, లైన్‌తండ, మూడుచెక్కలపల్లె, ఎర్రచెరువుతండ, బుల్యతండ, కొండాపురం, మురళీనగర్, గణేష్‌నగర్, ఆసరవెల్లి, లక్ష్మీతండ గ్రామాలతో పాటు 3194 ఎకరాల భూమి, ముంపుకు గురై సుమారు పది వేల మంది ప్రజలు నిల్వ నీడ



లేకుండా పోయి నిర్వాసితులుగా మారే ప్రమాదం ఉంది. 2014 రాష్ట్ర ప్రభుత్వంపై అంశాన్ని గుర్తించి దేవాదుల పైప్‌లైన్ ద్వారా రంగాయచెరువును నింపుతూ గొలుసు కట్టు చెరువులుగా మార్చి ఆ ప్రాంతంలో 1 సెంటు భూమి కాని ఒక ఆవాస ప్రాంతము కాని, ఒక గ్రామము కానీ, ముంపుకు కాకుండా టిఆర్‌ఎస్ ప్రభుత్వం రీడిజైన్ చేసి, ములుగు, నల్లబెల్లి, నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట, దుగ్గొండి మండలాలకు కాలువల ద్వారా నీరును సరఫరా చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రజలెవ్వరు డిమాండ్ చేయక పోయినా, మళ్ళీ మంజూరు చేయాలని, ఆగస్టు 30- 2024న దేవాదుల వద్ద జరిగిన పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న ఆదివాసీ, దళిత, గిరిజనేతర, పేదలు, భూములు, నివాసాలు కోల్పోయే అవకాశం ఉన్నందున ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, ప్రాజెక్టు ప్రతిపాదనను రద్దు చేయాలని ముంపు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ వినతిలో రంగాయ చెరువు రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు గూబ రాజు, పరికి రత్నం, బీ.పూల్‌సింగ్, నునావత్ రాజు, బీ.సోమ్లా, ఏ.బాను, బీ.బాలు, ఏ సాంబయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజాపాలన విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు కానున్న ప్రజాపాలన విజయోత్సవ భారీ బహిరంగ సభను కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్‌రావు అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు ఆదేశాల మేరకు ఛలో హన్మకొండ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ భారీ బహిరంగ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద మొత్తంలో 6000(మహిళా) అక్క చెల్లెలను విజయోత్సవ సభకు తరలించాలని కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ ప్రధాన కార్యదర్శులు బూత్ కమిటీ విభాగం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ఎన్రోలర్స్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, శ్రేణులు ప్రతి ఒక్కరు మహిళలకు అండగా ఉండి ఇట్టి సభను విజయవంతం చేయుటలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. డాక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మినిచ్చే శిశువులు ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు అందజేస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, సిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు హత్య కుట్రపై విచారణ జరిపించాలి

**-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు భద్రత కల్పించాలి**

**-విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల వెల్లడి**

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హత్యకు జరిగిన కుట్రపై విచారణ చేపట్టాలని కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, యూత్ నాయకులు జక్కు శ్రావణ్‌లు మాట్లాడారు. బిజెపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి స్వయంగా అంగీకరిస్తూ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలన్నారు. గతంలో



మంథని ఎమ్మెల్యేగా, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్‌గా ప్రజలు ఎన్నుకున్న పుట్ట మధూకర్‌ను హత్య చేయించేందుకు ప్రేరిపిస్తూ శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులు కుట్ర చేసినట్లు చల్లా నారాయణ రెడ్డి స్వయంగా వీడియో ద్వారా వెల్లడించారని, సాక్ష్యాత్తు తనతోనే హత్య చేయించేందుకు కారులో ప్రయాణం చేస్తున్నప్పుడు, ఫోన్ల ద్వారా ప్రేరిపిస్తూ పథకం రచించారని వీడియో ద్వారా వెల్లడించారని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతూ పేదవర్గాలకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తున్న పుట్ట మధును అడ్డు తొలగిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని శ్రీధర్‌బాబు స్వయంగా తనకు చెప్పినట్లు నారాయణ రెడ్డి వెల్లడించారని అన్నారు. కుట్రపై పూర్తి విచారణ చేస్తే పుట్ట మధుపై జరిగిన కుట్రతో పాటు మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో అనేక సందర్భాల్లో తనను చంపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని పుట్ట మధు ప్రజల ముందు వెల్లడించడం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం గన్‌మెన్‌లను తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గన్‌మెన్‌ల తొలగింపు కూడా కుట్రలో భాగమై ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పుట్ట మధుకు ఎలాంటి హానీ జరిగినా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, వెంటనే పుట్ట మధుకు భద్రత కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి చల్ల నారాయణ రెడ్డి వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకొని పుట్ట మధుకు భద్రత కల్పించాలని కోరారు. సమావేశంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మండల లక్ష్మారెడ్డి, వంగల రాజేంద్ర చారి, గాలి నడువలి, నరివెద్ది శ్రీనివాస్, ఉప్పు సంతోష్, జాగిరి మహేష్, రామిళ్ల రాజు, ఆత్కూరి శంకర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, బాబాయి చిన్న బిక్షపతి సోమవారం మృతిచెందారు. ఈ మేరకు వారి స్వగృహానికి చేరుకున్న మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ కాంగ్రెస్ నాయకులు ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు. వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్ద సుమన్, స్వామి, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటుకు కొట్టె ప్రభాకర్ చేయూత

**-కాటారం ఎస్సై అభినవ్‌కు రూ.10,000 అందజేత**

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు గాను కాటారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్ రూ.10,000/-లను కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌కు సోమవారం అందజేశారు. సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ సాధ్యపడుతుందనే పోలీస్ శాఖ పిలుపుతో తమవంతుగా సహకారం అందించడం జరిగిందని కొట్టె ప్రభాకర్ తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టె శ్రీహరి, కొట్టె జనార్ధన్, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాటారం అటవీ రేంజ్ అధికారిణీగా జాడి స్వాతి

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారిణీగా జాడి స్వాతి పదవి బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించిన ఆసీఫ్ అలీ వరంగల్‌కు బదిలీ కాగా మహదేవపూర్ అటవీ శాఖ రేంజ్ అధికారి రవి ఇంచార్జ్ రేంజ్ అధికారిగా కొనసాగారు. కాగా జాడి స్వాతి శనివారం కాటారం రేంజ్ అధికారిణీగా పదవి బాధ్యతలు చేపట్టింది. ఈసందర్భంగా అటవీ శాఖ సిబ్బంది రేంజ్ అధికారిణి స్వాతిని శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి స్వాగతించారు. ఈకార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి



నుండి కూడా జిల్లాకు సంబంధించి నటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. నేడు జిల్లా నలుమూలల నుండి 52 మంది ప్రజావాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



నేడు మంగళవారం వరంగల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్న ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి మహిళలు వరంగల్ వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, డీఆర్డీఏ, పంచాయతీ రాజ్, ఆర్టీసీ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ వెళ్లే సభ్యుల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి బస్సుకు పర్యవేక్షణకు లైజన్ అధికారి, పోలీస్ సిబ్బందిని నియమించాలని తెలిపారు. అల్పాహార, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్ సభా స్థలికి చేరుకోవాల్సి ఉన్నందున ఉదయం 10 గంటలకు జిల్లా నుండి బస్సులు బయలుదేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి బస్సుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే వెళ్తున్న సభ్యులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని పేర్కొన్నారు. బస్సులో ఎంతమంది వెళ్తున్నారో పకడ్బందీ జాబితా ఉండాలని, తిరిగి క్షేమంగా గమ్యం చేరే వరకు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులను ఆదేశించారు. డీఆర్డీఏ సమన్వయం చేయాలని సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఏ అవినాష్, ఆర్టీసీ డీఎం హిందూ, అన్ని మండలాల ఎంపిడిఓ లు తదితరులు. పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలకు మారుపేరు పుట్ట మధు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య

మల్హర్‌రావు, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, తాడిచర్ల పిఎస్పిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో తమ ఉనికి కోల్పోతున్నామని భావించిన పుట్ట మధు, చల్ల నారాయణరెడ్డి తమ స్వార్థపూరిత రాజకీయాల కోసం రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబుపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రిపై ఆయన సోదరుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని,ఇప్పటికైనా బేషరతుగా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు.హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ పుట్ట మధు అన్న విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని వారు అన్నారు. దుద్దిళ్ల కుటుంబం స్వర్గీయ శ్రీపాద ఇరవై ఏళ్ళు, శ్రీధర్ బాబు ఇరవై ఏళ్ళ రాజకీయ చరిత్రలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్న నేపథ్యంలో మంథని నియోజకవర్గం శాంతియుతంగా,ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని తెలిపారు. నాలుగేళ్ళ పుట్ట మధు పాలనలో నియోజకవర్గంలో హత్యలు, హత్య రాజకీయాలతో ప్రజలు ఆందోళనకు గురైన విషయం నిజం కాదని ప్రశ్నించారు.చల్లా నారాయణరెడ్డికి దుద్దిళ్ల కుటుంబం రాజకీయ భిక్ష పెడితే దుద్దిళ్ల కుటుంబంపై నిరాధారమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ ఇద్దరు నాయకులను నియోజకవర్గ ప్రజలు నమ్మరని తెలియడంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.



# ప్రజా విజయోత్సవాలను దిగ్విజయం చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



నేటి నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు జరుగనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 19 వ తేదీ నుండి డిసెంబర్ 7 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రతి రోజు మూడు ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమాలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఒక్కొక్క కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా ప్రజాపాలన కళాజాత నిర్వహించాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు నేరుగా సేవల అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అన్ని కార్యక్రమాలు ప్రజల నడుమ మరింత పారదర్శకతతో, సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సహకారం ఎంతో కీలకమని, అందరూ భాగస్వామ్యం కావాలని, ప్రజాసేవలపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఆర్వో శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో విజేతగా ఆదర్శ విద్యార్థులు

## గ్రూప్ ఫోక్ డాన్స్‌లో రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో కాటారం మండల కేంద్రానికి చెందిన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు గ్రూప్ ఫోక్ డ్యాన్స్ విభాగంలో విజేతలుగా నిలిచారు. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికయ్యారు. ఆదర్శ విద్యార్థులకు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జైపాల్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, పీడీలు రమేష్, రాజయ్య, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ భద్రయ్య, ఏసీజీ రవీందర్ రెడ్డిలు సర్టిఫికెట్, బహుమతులను అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శిరీషా, బీపీరావు, సతీష్ లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితలు అభినందించి సన్మానించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు

## తాడిచెర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య

## పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండలం లోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వల్లేంకుంట , కొయ్యూర్, ఎడ్లపల్లి ,చిగురుపల్లి, పాత రుద్రారం గ్రామలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పి ఎ సి స్ చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వార కల్పిస్తుందని దీన్ని రైతులు వినియోగించుకోవాలి అని, ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్దతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయటం జరుగుతుంది అని పేమెంట్ విషయం లో రైతులు తప్పని సరిగా ఆధార్ కార్డు మరియు మొబైల్ నంబర్ అనుసంధానం చేస్కొని ఉంటేనే ఓటిపి ద్వారా కొనుగోలు చేయటం చేయటం జరుగుతుంది అని సూచించారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచులు శనిగరం రమేష్ ,సిద్ది లింగమూర్తి ,తాజ మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం,పి ఎ సి ఎస్ డైరెక్టర్స్ సంగెం రమేష్ , కొ అప్షన్ మెంబెర్స్ ఎడ్ల నారాయణ, కటకం శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారి అనుష ,మండల నాయకులు ఐత రాజిరెడ్డి, బడితల రాజయ్య, కొండ రాజమ్మ, జంగిడి శ్రీనివాస్ , ఆయూబ్ ఖాన్ మరియు పి ఏ సి స్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ మహిళా సదస్సును విజయవంతం చేయండి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం చైర్మన్ దండు రమేష్

మల్హర్‌రావు, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం చైర్మన్ దండు రమేష్ మాట్లాడుతూ మంగళవారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభలలో బాగంగా నిర్వహిస్తున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత పది సంవత్సరాల నుండి రాష్ట్రంలో బీఆర్ఎస్ తెలంగాణ రాక్షసుల సమితి (దొరలు) పాలించి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని ముందుచూపు, సోయిలేని పనులు చేసి రాష్ట్ర ప్రజల సొమ్మును లక్షల కోట్ల కమిషన్ల మెక్కి ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పులు చేసి, అప్పుల కుప్పగా చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ముప్పయి ఏళ్ళు వెన్నక్కి నెట్టారని ఆరోపించారు. ప్రతి పక్షాలకు చెంప చెల్లుమనిపించేలా సభను విజయవంతం చేయగలరని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

*శాయంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, జోగంపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ముఖ్యమని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సేవా దృక్పథంతో పారదర్శకంగా పనిచేయాలని అన్నారు. అవకతవకలకు పాల్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తామని హెచ్చరించారు. మండల రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని



అన్నారు. వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ఇప్పుడు ఉన్న పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకుడు దుబాసి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీ ఏర్పాట్లు

### భారీ విద్యుత్ కాంతులతో ముస్తాబైన కాళోజీ కళాక్షేత్రం

### నగరమంతా సీఎం కటౌట్లతో కాంగ్రెస్ పార్టీ భారీ ఏర్పాట్లు

*ప్రభాతవార్త బాలసముద్రం :*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా నగరమంతా విద్యుత్ కాంతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కటౌట్ లతో అంగరంగ వైభవంగా తయారైంది. ముఖ్యంగా హనుమకొండ బాలసముద్రంలో ఏర్పాటు చేసిన కాళోజీ కళాక్షేత్రం అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులతో విరజుముతుంది. 4. 25 ఎకరాల్లో రూపాయలు 95 కోట్ల వ్యయంతో నిర్మాణమైన కాళోజి కళాక్షేత్రం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమై న ఈ ప్రాజెక్టు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పర్యవేక్షణలో పూర్తయింది. హైదరాబాదులోని రవీంద్ర భారతికి దీటుగా ఈ కళాక్షేత్రం నిర్మితమైంది. ఇందులో అత్యాధునిక ఆడియో విజువల్స్ సిస్టంతో పాటు సాంస్క ృతి కార్యక్రమాలు థియేటర్ ప్రదర్శనలు ఇతర కళా రంగ కార్యక్రమాలకు వేదికగా మారనుంది ఈ ఆడిటోరియంలో 1127 మంది కూర్చునేందుకు వీలుగా సీట్ల సామర్థం ఉంది. అంతేకాక చిన్న చిన్న సాంస్క ృతి సమావేశాల కోసం ప్రత్యేకంగా నాలుగు మినీ హాళ్ల



ఏర్పాటు చేశారు. కాళోజి నారాయణరావు జ్ఞాపకాలు, ఫోటోలు, పురస్కారాలు వంటి అంశాలతో గ్రౌండ్ ఫ్లోర్లో గ్యాలరీ ఏర్పాటు చేయడం జరిగింది. కళాక్షేత్రాన్ని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి రాక సందర్భంగా కళాక్షేత్రం ప్రాంతంలో అంగరంగ వైభవంగా భారీ కటౌట్ల తో పాటు కళాక్షేత్రం విద్యుత్ కాంతులతో ప్రజలను ఆ చుట్టుపక్క ప్రాంతాల వాళ్ళు ను ఆకట్టుకుంటుంది. మరో ప్రక్క సీఎం రాక సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో జరిగే సీఎం భారీ బహిరంగ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు

# సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిక్షేకం చేసిన ఎంపీ కడియం కావ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య అనంతరం డీసీసీ భవన్ చౌరస్తలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి ముఖ్యమంత్రి గారి చిత్రపటానికి క్షిరాభిషేకం చేసి, మామూనూరు విమానాశ్రాయం స్థలాన్ని సందర్శించారు అనతరం సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి మేళా స్టాల్స్ ను ఎంపీ డా.కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ...హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మీ కమీషనల్ కోసం కకృతి బుద్ధితో కాళోజీ కళాక్షేత్రం ఆగం చేస్తే నిధులు తెచ్చుకుని స్వర్వంగా సుందరంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభిస్తుంటే బిఆర్ఎస్ వాల్లు జిర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేస్తుందని అన్నారు. నియోజకవర్గాలుగా అభివృద్ధి కొరకు వరుస జీవోలను ప్రభుత్వం విడుదల చేస్తుందని అవి చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అవసరమైన విమర్శలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఏడు కోట్ల అప్పు ఎందుకు చేశారో చెప్పాలని ఎంపీ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. ఓరుగల్లు గడ్డపై మహిళా సదస్సు భారీ బహిరంగ నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. జిల్లాలో కొ త్ గా రీజనల్, ఔటర్, ఇన్నర్ రోడ్లు తో వరంగల్ రూపు రేకలు మారనున్నాయని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు కృషికీ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయక కాలయాపన చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత విస్తృతమైన ఆలోచనలు చేసి మాస్టర్ ప్లాన్ 2041 ఖరారు చేశామని అన్నారు. వరంగల్‌లో అద్భుతమైన అభివృద్ధి



చూపించి.. రెండో రాజధానిగా ప్రకటించే దిశగా మేము పని చేస్తున్నామని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌కు వరద ముంపు నివారణ పనుల నిమిత్తం మరో 160.92 కోట్లు విడుదల చేయడం మా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు 863 ఇండ్లను మంజూరు చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట, హనుమకొండ, వరంగల్‌తో పాటు చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలు మాస్టర్ ప్లాన్ పరిదిలోకి వస్తాయని, మెత్తం 1805 చదరపు కిలో మీటర్ల మేర పరిధిని విస్తరించి జనగామ జిల్లాలోని కొన్ని మండలాలు ఈ వరంగల్ మాస్టర్ ప్లాన్‌లో కలుస్తాయని అన్నారు. చుట్టూ రీజనల్, ఔటరు, ఇన్నర్, కనెక్టెడ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, రాష్ట్ర టూరిజం సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, పుల్ల పద్మ, కుచన రవళి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు గార్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పలుగుల మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ గా కొక్కొండ సత్తయ్య గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

*తుర్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త*

వాసాల మర్రి పలుగుల మైసమ్మ దేవాలయ కమిటీ నూతన చైర్మన్గా కొక్కొండ సత్తయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోగల పలుగుల మైసమ్మ దేవాలయం ్రఆవరణలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు .ప్రధాన కార్యదర్శిగా కనక నాగరాజు, ఉపాధ్యక్షులుగా చిన్నూరి మహేష్, ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారిగా నాగపురి రమేష్, ఉప కార్యదర్శి లుగా పోతరాజు నరసింహులు, గుంటిపల్లి సత్తయ్య, తాండ్ర రాములు, గౌరవ సలహాదారులుగా పలుగుల లింగయ్య, తోడేటి జహంగీర్, సుక్క రామ నరసయ్య, జేరిపోతుల యాదగిరి, దుబ్బాక పాండు, కలకొండ బిక్షపతి, మీడియా పబ్లికేషన్ పోగుల ఆంజనేయులు, ప్రచార కమిటీ ఎరుకల శ్రీనివాస్, మెరుగు సతీష్, దుబ్బాక భాస్కర్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు




## ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చెయ్యండి.

*. రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 18*



హన్మకొండ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగుతున్న ప్రజా పాలన విజయోత్స వ సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి అత్యధికంగా తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి గారు రానున్నారని, ఇట్టి సభకు పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు తరలిరావాలని అన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ వైస్ చైర్మన్

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్18*



గౌరవ స్థానిక శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు రాయపర్తి మండలం తిరుమలయ పల్లి గ్రామంలోని పారుపల్లి వినోద రామ్ రెడ్డి ల కోడలు ,కుమారుడు "కృష్ణవేణి అనిల్ రెడ్డి"ల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి, బండి కుమారస్వామి, శీల ఎల్లారెడ్డి, పారుపల్లి మధుసూదన్ రెడ్డి, పారుపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

*ఎడ్యుకేషన్ కేయు, నవంబర్ 18 ప్రభాతవార్త :*




కులగణన సామాజిక న్యాయం అనే అంశంపై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో సోమవారం పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజ విభాగం సెమినార్ హాల్ లో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు కులగణన సామాజిక న్యాయం అనే అంశం పై ఏర్పాటుచేసిన రాష్ట్ర సదస్సు లో వివిధ కులాలకు సంబంధించినటువంటి వ్యక్తులు పాల్గొంటారని తెలిపారు ముఖ్య అతిథిగా తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, విశిష్ట అతిధులు గా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సామాజిక ఉద్యమకారులు, ఇఫ్లూ, ఆచార్యలు డాక్టర్ కే. రాజారామ్ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.నల్లాని శ్రీనివాస్, జిల్లా పాస్ నాయకులు డా.డి. శ్రీకాంత్ యాదవ్, పి.వెంకటేశ్వర్లు, డా.మో టె చిరంజీవి, ఈర్ల సురేందర్ తో పాటు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మంత్రి సీతక్క కు ఆహ్వానం

మంగపేట నవంబర్18, ప్రభాతవార్త.

పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్కకు అంబేద్కర్ సంఘం నాయకులు సోమవారం కలిసి ఆహ్వానించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండలం కమిటీ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టా పన మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో,భారత భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం కోసం తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందించి గౌరవంగా ఆహ్వానించడం జరిగింది. ఈ ఆహ్వానాన్ని మన్నించి సీతక్క వస్తాను అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మానవ హక్కుల కోసం, మనిషి స్వేచ్ఛ కోసం జీవితం మొత్తం త్యాగం చేసిన మహోన్నత మేధావి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు. కులం, మతం, వర్గం, ప్రాంతం అనే బేధాలు లేకుండా భారతీయుడు అయినా ప్రతి ఒక్కరు ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని, ఎటువంటి బేషజాలకు,బేధాభిప్రాయాలకు పోకుండా ఈ సభను విజయవంతం చేయాలి అని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి



బాసారికాని హరికృష్ణ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టా పన కమిటీ మండల అధ్యక్షులు యేంపెల్లి సమ్మయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సీ పీ ఎం జిల్లా నాయకులు ఎల్ పీ ముత్యాలు, అంబేద్కర్ సంఘం మండల నాయకులు యేంపెల్లి వీరస్వామి, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టా పన మండల కమిటీ నాయకులు కర్రి నాగేంద్ర బాబు,ఎడ్ల నరేష్,పల్లె శోభన్, మురుకుట్ల నరేందర్ వి. ఓ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంఘం ముఖ్య సలహాదారులు మైల జయరాం రెడ్డి, అయ్యోరి యానయ్య, చాదా మల్లయ్య, ఇస్సార్ ఖాన్, ముతినేని ఆది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసమే ఉచిత చేపల పంపిణీ

**మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మత్యకారుల ఆర్థికంగా బలో పేతం చేసేందుకు చేప పిల్లల పెంపకంపై దృష్టి సారించినట్లు ములుగు జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న అన్నారు. వెంకన్న మాట్లాడుతూ,సోమవారం మండలంలోని లక్నవరం సరస్సులో మత్స్యశాఖ అధికారుల సమక్షంలో 8 లక్షల 33 వేల చేప పిల్లలని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని చేప పిల్లలు సరస్సులో వదిలేమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి మత్స్య కారులు ఆర్థికంగా అభివృద్ధి కావలనే ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం పెట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు ఎఫ్ ఎఫ్ ఓ రమేష్ సిబ్బంది క్రిష్ణ,ఇరిగేషన్ అధికారులు మోనిక, నెహరిక సొసైటి డైరెక్టర్స్ యాటరఘు, యం వెంకన్న,కె రఘు,కె రమేష్, బి ఆయిలయ,పి కిరణ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

బీబీనగర్ నవంబర్ 18 ప్రభాతవార్త:



ఫార్మా కంపెనీల పేరుతో లంబాడీల భూములు లాక్కోడానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రబాబు నాయక్ లు అన్నారు. కొడంగల్ నియోజకవర్గం, గిరిజన లంబాడిలో భూములను ఫార్మా కంపెనీల పేరుతో నిర్బంధంగా తీసుకోవడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చలో కొడంగల్ పిలుపునిచ్చిన సందర్భంగా ముందస్తు అరెస్టులపై ఆదివారం వారు మాట్లాడుతూ అర్ధరాత్రి లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను తీవ్రంగా ఖండించారు. ముందస్తు అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల భూములను తీసుకోవడం ముమ్మాటికి లంబాడీల హక్కులను కాలరాయడమేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో లంబాడీలకు రక్షణ లేకుండా పోయిందని, అన్నారు లంబాడి రైతులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలకు అవుతామని అన్నారు.

## గిరిజన నాయకులను అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**లంబాడి హక్కుల సమితి నాయకుల ముందస్తు అరెస్ట్**

**జిల్లా అధ్యక్షులులకావత్ నర్సింహా నాయక్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా లంబాడి హక్కు పోరాట సమితి నాయకులను పసర పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని,లంబాడి హక్కుల పోరాటం సంఘం జిల్లా అధ్యక్షుడు లాకవత్ నరసింహ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ నాయక్ మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా లగాచర్లకు గిరిజన రైతులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు,కార్యకర్తలను మరియు అన్ని గిరిజన సంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా రాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదిఅన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి లేని పక్షంలో ఇంకా భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎదుర్కొంటామని మా లంబాడీల భూమి జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టేది లేదని లగచర్ల బాధితులకు అండగా ఉంటామని లగచర్ల బాధితులు రైతులు వారి అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయాలని కుట్రతో రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న కుట్ర ఈ అక్రమ అరెస్టులు అందుకోసమే వెంటనే బేషరతుగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని, చెప్పి లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుందిఅన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా భారీ పోరాటానికి పిలుపునివ్వవలసి వస్తుందనిఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు వాంకుడోత్ రాజు, బాండవత్ తిరుపతి, మాలోత్ రవికుమార్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు అజ్మీరా సురేష్, సీనియర్ నాయకులు లకావత్ చందులాల్ , పున్నం చందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం వాసు

వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో జరిగిన 9వ మండల మహాసభలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శితో పాటు 23 మంది మండల కమిటీ సభ్యులు,2 ఆహ్వానితులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్యానం శ్రీనివాస్ మాట్లాడుతూ .. పార్టీ రాష్ట్ర కమిటీ మాపై నమ్మకంతో బాధ్యతాయుతమైన హోదాను కల్పించిందని, సాయశక్తులా పార్టీ పటిష్టతకు పాటుపడతామని అన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం దిశగా పోరాడుతానని అన్నారు. ఎర్రజెండా వైభవాన్ని గడపగడపకు చాటి చెపుతానని అన్నారు. పార్టీ పెద్దలకు మరొక సారి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు

# ములుగు వార్త

## బాల కార్మికుల నిర్మూలనే మనందరి లక్ష్యం

**న్యాయవాది భానోత్ స్వామిదాస్**



**ములుగు, నవంబర్ 19, ప్రభాతవార్త :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా ఈరోజున ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ఇంచర్ల గ్రామ సమీపంలో ఉన్న అంజన పైప్స్ కంపెనీ ని సందర్శించి, బాలకార్మికుల నిర్మూలనకై పాటుపడాలని,చిన్న పిల్లలతో పనిచేయించడం నేరం అని, అలాగే బాల్యవివాహాల చట్టాలగురించి, పోక్సో చట్టాల గురించి, మరియు ఉచిత న్యాయం ఎలాపొందాలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, మరియు కార్మికులు పాల్గొన్నారు.

## విప్లవ విద్యార్థి అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి!**

**ప్రముఖ న్యాయవాది, ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్**

**ఆర్ఆర్ పిఎస్ అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాద్గే**



**ములుగు, నవంబర్ 19, ప్రభాతవార్త :** ములుగు లో జరిగిన పిడిఎస్ యు 50 వసంతాల యాదిసభకు హాజరైన ఉద్యమకారులు అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడానికి ప్రాణ త్యాగం చేసిన విప్లవ విద్యార్థి అమరవీరుల త్యాగాలు మరువలేనివని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాద్గేలు అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ 50 వసంతాల విప్లవ విద్యార్థుల అమరవీరుల యాది సభలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించి పాటుపడాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,నాయకులు సమ్మయ్య, నవీన్,రఫీ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు

భువనగిరి ,నవంబర్ 18 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు. రెండో రోజు పేపర్3 పరీక్షకు 6,043 అభ్యర్థులకు గాను 3,073 అభ్యర్థులు హాజరయ్యారన్నారు. 2,970 అభ్యర్థులు గైర్హాజరయ్యారన్నారు. పేపర్3 పరీక్షకు 50.85 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. పరీ క్షసమయంలో పోలీసులు సంబంధిత అధికారులుఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించారు.

# తోటి మిత్రుడు మృతిపట్ల హమాలీ సంఘం కన్నీటి పర్యంతం

### అకాల మృతి పట్ల విషాదవదనంలో కాటాపురం

### కంటతడి పెట్టిన చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు

**తాడ్వాయి, నవంబర్ 18, ప్రభాతవార్త:** సమాజ సేవలో అందరివారి వలె అత్తె శ్రీను మెదిలే వ్యక్తి అని ఆయన సేవలను పలువురు కొనియాడారు. మండలంలోని కాటాపురం గ్రామస్తుడు అత్తె శ్రీను పేద కుటుంబం అయినప్పటికీ కాయాకష్టం చేసి కుటుంబాన్ని పోషించుకునేవాడు. డబుల్ బెడ్ రూం కాలనీలో ఉంటున్నాడు. ఆ కాలనీ యువకులతో కలిసి హమాలీ పని చేసేవాడు. కిరాణా షాపులు బాగా ఉన్నందున ట్రాన్స్‌ఫోర్టు లారీల్లో వరంగల్ మార్కెట్ నుండి సామాగ్రి వస్తే షాపుల వద్ద దింపేవాడు. అన్ని షాపులకు హమాలీ సేవలను అందించేవాడు. అత్తె శ్రీను అని పిలిస్తే వెంటనే వెళ్లి పనిచేసే వ్యక్తి అని పేరు పొందాడు. ఐలాపురం, కాటాపురం, ఎస్సీ కాలనీ, పెరికవాడల్లో అందరితో కలిసి మెలసి ఉండేవాడు. అతను ఉన్నట్లుండి సోమవారం మధ్యాహ్నం ఐలాపురం షాపుల వద్ద మాట్లాడు తుండగా, అకస్మాత్తుగా కింద పడి స్పృహకోల్పోయాడు. కూరగాయల షాపు యజమాని ముదురుకోళ్ల రాజేందర్‌కు సైతం గత కొంత కాలం నుండి పని చేస్తున్నాడు. శ్రీను కింద పడిన విషయం తెలిసి రోడ్డు వెంబడి వెళ్తున్న తెలిసిన వారు కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. డబుల్ బెడ్ రూంలలో నివాసం ఉంటున్న అతని ఇంటికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే మృతి చెందాడు. శ్రీను మృతి పట్ల వ్యాపార షాపుల యజమానులు





దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. మహాలీ కూలీలు కూడా శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. అత్తె శ్రీనుకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. శ్రీను మృతితో కాటాపురం గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. చుట్టు ప్రక్కల గ్రామాలలో అత్తె శ్రీను అంటే మంచి పేరు ఉంది. అతని అంత్య క్రియలకు వ్యాపారస్తులు, పెరెకవాడ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, హమాలీ సంఘంనాయకులు, మహిళలు తదితరులు హాజరైనారు.

# ఇందిరా గాంధీ మహిళాశక్తి విజయోత్సవ సభను దిగ్విజయం చేయాలి

### -కాంగ్రెస్ జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు

*సంగెం, నవంబర్ 18, ప్రభాతవార్త*


భారతదేశ మాజీ ప్రధానమంత్రి, అలీన దేశాల అగ్రనేత స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న సందర్భంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవ భారీ బహిరంగ సభలో భాగంగా మొదటగా హన్మకొండ జిల్లా సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి గ్రౌండ్‌లో జరిగే ఇందిరాగాంధీ మహిళా శక్తి భారీ బహిరంగ సభను పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని సంగెం మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యలో తీగరాజుపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి హరిబాబు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ నెల 9న జరిగబోయే ఇందిరాగాంధీ మహిళాసంఘాల సమావేశానికి మహిళా సంఘాలను తరలించుటకు ముఖ్య సమావేశాలు మహిళా సంఘాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ నేడు నేడు హన్మకొండలో జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు మహిళా సంఘాలు తరలిరావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మహిళా సంఘాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు గావించారని వీరితో పాటు ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సొసైటి డైరెక్టర్లు, చైర్మన్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనుబంధ సంఘాల నాయకులు, వార్డు స్థాయి నుండి బూత్ స్థాయి వరకు అన్ని గ్రామాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు వారు వారు నిర్వహించుకున్న వాహనాల్లో వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మహిళల జీవన అభ్యున్నతి కోసం అన్ని రంగాల్లోనూ



వారిని అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని మహిళల కోసమే రాష్ట్రంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ మహిళా శక్తి అనే పేరుతో బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నారని ఈ సమావేశాల్లో మహిళా సంఘాల పురోగాభివృద్ధిపై సంక్షిప్తంగా వివరిస్తారని అందుకు నియోజకవర్గంలోని మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఇందిరగాంధీ మహిళా శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన మరోసారి మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ జనార్ధన్, సోమిడి అంజన్‌రావు, సీనియర్ నాయకులు కరుజుగుత్త గోపాల్‌రావు, స్థానిక మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ అభిలాష్, ఉపాధ్యక్షులు ఇటుకాల రాములు, సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, నాయకులు ఇటుకాల సుమన్, సతీష్, మైనాల రవీందర్, నాంపల్లి రాంబాబు, సోలగూడి ప్రవీణ్, రంగరాజు మహేష్‌చంద్ర, రంగరాజు బిక్షపతి, ఇటుకాల సురేష్, గుగులోతు రాంజీనాయక్, గుగులోతు పంతులునాయక్, మహిళా సంఘాల నాయకురాల్లు పొడిశెట్టి పద్మ, గజ్జల యాకలక్ష్మి, గజ్జల సరోజన, హింగె సుజాత, ఇటుకాల అమల తదితరులు పాల్గొన్నారు.

# చందుపట్ల పిఎసిఎస్ కమిటీని కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త :*



మండలం పరిధిలోని చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమిటీని రద్దు చేస్తూ అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటరెడ్డికి బాధ్యతలు అప్పగించిన ఆదేశాలను రద్దు చేస్తూ యధావిధిగా కమిటీని కొనసాగి ంచాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు మందడి లక్ష్మీనరసింహా రెడ్డి, సంఘం కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, గంధమల్ల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్ రెడ్డి, నల్ల లక్ష్మీ, భూర్గూ సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి సావిత్రమ్మ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# వెలిమినేడులో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

*చిట్యాల రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించేందుకుగాను హైదరాబాద్ విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట ప్రభుత్వం ట్రామాకేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ ట్రామాకేర్ సెంటర్ ను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామపరిధిలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆగ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు దేశబోయిన నర్సింహ్మా సోమవారం నల్లగొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో జిల్లా అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని దాని ప్రక్కనే ఆసుపత్రి కోసం గతంలో కేటాయించిన స్థలం కూడా ఉందని ఆస్థలంలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేస్తే ప్రమాద బాధితులతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోకరంగా ఉంటుందని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# ఏటూరునాగారం వార్త

# కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలి

### వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన, వినతి

*భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త:*



మధ్యాహ్న భోజన వంట కార్మికులకు 9 నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, మెస్ ఛార్జిలను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ కార్యాలయంలో ఎదుట నిరసన తెలిపి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏ. ఓ జగన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ,..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ. 10 వేలు ఇస్తానన్న హామీని అమలు చేయాలని, కార్మికులకు ప్రమాద బీమా పథకంతోపాటు వయసు పై బడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు గుర్రాల రాజమణి, అనసూర్య, సంధ్య, లక్ష్మీ, మమత, వీరాస్వామి, గౌసియా, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

*గుండాల నవంబర్ 18 ప్రభాతవార్త*

మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసాన్నిపురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఏర్పాటుచేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. పండితులు ఉప్పల రమేష్ శర్మ ,అనిల్ శర్మలు వేదమంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆర్యవైశ్యులు



కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పవిత్రమైన శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాల ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వనభోజనాలు స్వీకరించి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బజ్జూరి నాగరాజు ,గట్టు సత్యనారాయణ, నగేష్ ,బుక్క కృష్ణమూర్తి , శ్యామశెట్టి శ్రీనివాస్ ,ఇమ్మడి దశరథ ,గుజ్జ దశరథ ,సతీష్, లింగమూర్తి ,లింగయ్య ,బుక్క కృష్ణ, బుక్క చంద్ర శేఖర్ ,సంతోష్, వెంకటేష్ ,యాదగిరి ,ఇమ్మడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణే ధ్యేయం

## రూపాయలు 42 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దమే ప్రధాన ధ్యేయమని ఇందుకోసం రూపాయలు 42 కోట్ల అభివృద్ధి నిధులతో పనులు ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని తొమ్మిది వార్డులలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అంతర్గత రోడ్లు మురికి కాల్వలు, కల్వార్టులు, నూతన నిర్మాణం కోసం 14వ ఆర్థిక సంఘం నుంచి నాలుగున్నర కోట్ల నిధులు, టియూఎఫ్ఐడిసి నుంచి రూ.25 కోట్లు వెచ్చించి పట్టణమంతా సుందరీకరణ చేస్తున్నామని అన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గత ఐదు సంవత్సరాలలో నిధుల కొరతతో పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని మురికి కాల్వలు, రోడ్లు శిథిలమయ్యాయని అన్నారు. ప్రజలకు రవాణా సౌకర్యంతో పాటు మురికి నీరు ఎక్కడికక్కడే పేరుకుపోయి పట్టణమంతా దుర్గంధంతో మునిగిపోయిందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంటాయని, శుద్ధి చేసిన మంచినీటిని నిత్యం ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 15, 4, 6, 8, 9, 18, 19, 20, 24 డివిజన్లలో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వీటితో పాటు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌తో ఆరవ డివిజన్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, ఒబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల త్రవ్వకాలకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

-ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం, నవంబర్18, ప్రభాతవార్త:

కాకతీయుల కాలంనాటి బయ్యారం చెరువు కట్టపై మైసమ్మతల్లి విగ్రహం కింద శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు జెసిబితో తొలగించి విగ్రహాలను తస్కరించారు. ఈ మేరకు సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుప్తనిధుల త్రవ్వకాలకు పాల్పడి విగ్రహాన్ని అపహరించిన వారు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భక్తులు, ప్రజలు, ఎవరు కూడా అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. చుట్టుప్రక్కల గ్రామ ప్రజల సహాయంతో మైసమ్మతల్లి విగ్రహాన్ని పునర్నిరించుకుందామన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో నావంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. అక్కడకు వచ్చిన రైతులతో మాట్లాడుతూ మేజర్ సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడుగగా అక్కడే ఉన్న రైతులు బయ్యారం చెరువులో పూడికతీత, అలుగు, కట్టఎత్తుపెంచి నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, సీతారామ ప్రాజెక్టు నుండి బయ్యారం చెరువుకు నీరు తరలించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే తన వంతు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ కృష్ణ, ఏఈ పృధ్వి, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఏవో రాంజీ, ఎంపిడివో విజయలక్ష్మి, సీతారాంరెడ్డి, శ్రీనివాస్, ఏపిఓ నర్సింహారావు, సిసిలు అలీ, ఐకెపి వివో నాగమణి, నాయకులు ప్రవీణ్‌నాయక్, వీరభద్రం, అన్నపూర్ణ, రాంచంద్రయ్య, వెంకట్రావు, కిషన్‌నాయక్, శ్రీనివాసరెడ్డి, వెంకన్న, నాగేశ్వర్‌రావు, వెంకటపతి, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కేంద్రం తనిఖీచేసిన కలెక్టర్

తరిగొప్పుల, నవంబరు 18 ప్రభాతవార్త :

మండలపరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం ధాన్యానికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని రికార్డులు పరిశీలించి ఆరా తీసి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కేంద్రం నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేపై అధికారుల పనితీరు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరచారి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మాలతి, ఏఈవో ప్రవళిక, సీసీ రాములు, ఐకేపీ కేంద్రం నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గానికి త్వరలో 3500ఇందిరమ్మ ఇండ్లు



ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గానికి త్వరలో 3500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నట్లు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ సభను నేడు (మంగళవారం) ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ సుబేదారిలో జరిగే బహిరంగ సభ విజయవంతం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతీ ఒక్కరిపై ఉందని, పాలకుర్తి నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కూడా మొదలయ్యాయని, ఇది ఆరంభం మాత్రమేనని ఇంకా చాలా పనులు ఉన్నాయని, ప్రతీ పనిని నేను పూర్తి చేస్తానని, వెనకడుగు వేసేది లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే సీఎంఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరామ్, సురేష్‌నాయక్, మండల కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షుడు నాగన్నగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ రాఘవరావు, మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ యాకాంతరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జగన్‌కుమార్, వన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుల జాప్యంపై తాళాలు ..

స్మశాన వాటికకు తాళం వేయడంతో రోడ్డుపైనే దహన సంస్కారాలు ..

అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామంటున్న మాజీ సర్పంచ్‌లు..

పెండింగ్ బిల్లుల కొరకు ఎదురుచూపులు

నర్సింహులపేట, ప్రభాతవార్త:

గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్ లు కార్యాలయాలకు,స్మశాన వాటికలకు తాళాలు వేస్తున్న దుస్థితి దాపురించింది.మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి నరసింహుల పేట మండలంల ఒక గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో స్మశాన వాటికలో అంత్యక్రియలను కాంట్రాక్టర్ అడ్డుకున్నాడు.గేటుకు తాళం వేయడంతో చేసేదేమీ లేక శవాన్ని రోడ్డుపైనే ఖననం చేయాల్సి న పరిస్థితి నెలకొంది.పెండింగ్ బిల్లులు చెల్లించనందుకు తాళాలు వేయాల్సి న పరిస్థితి వస్తుందని అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని ఏం పాపం చేశామని ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదంటూ బాధలు వెళ్ళబోస్తూ...వెంటనే బిల్లులు చెల్లించాలని గత పాలకులు కోరుతున్నారు. ..వదిహేను నెలలుగా చెల్లించని బిల్లులు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు కొన్ని శిథిలావస్థకు చేరగా..మరి కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు లేకుండా ఉన్నాయి.విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన గత ప్రభుత్వం పాఠశాలల బలోపేతం కొరకు ప్రైవేటుకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి అనే కార్యక్రమం ద్వారా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు,కరెంటు, కుర్చీలు,బల్లాలు,అదనపు తరగతి గదుల నిర్మాణం మొదలైన పనులను చేపట్టింది. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు ఉండగా ఒక్కో మండలంలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేయగా.. అందులో భాగంగానే నర్సింహులపేట మండలంలో 17 పాఠశాలలను ఎంపిక చేసింది. అభివృద్ధి చేశాం.. అప్పుల పాలయ్యాం మూడావత్ శాంతి లోక్యాతండా మాజీ సర్పంచ్ తండాలను గ్రామ పంచాయత



# సీఎం బహిరంగ సభ సందర్భంగా ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల నుండి 518 బస్సులు బహిరంగ సభకు ఏర్పాటు.

ప్రభాతవార్త బాలసముద్రం:

మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో జరిగే సీఎం భారీ బహిరంగ సభకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9 డిపోల నుండి సుమారు 518 బస్సులను వివిధ ప్రాంతాల నుండి ప్రజలను, కాంగ్రెస్ శ్రేణులను నేరుగా బహిరంగ సభకు బస్సులలో తీసుకొచ్చేందుకు భారీ ఏర్పాట్లు చేసింది. అంతేకాక ఇతర జిల్లాల నుండి 450 పైచిలుకు బస్సులను అదనంగా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సుమారు రాష్ట్రవ్యాప్తంగా 1000 ఆర్టీసీ బస్సులు బహిరంగ సభకు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాసనసభ్యులతో పాటు రాష్ట్ర మంత్రివర్గం, ఇతర ముఖ్య నాయకులు ఈ బహిరంగ సభలో పాల్గొంటున్నందున కాంగ్రెస్ శ్రేణులు భారీ ఏర్పాటు చేశాయి.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ఏటూర్‌నాగారం, నవంబర్ 18, ప్రభాతవార్త:



ఏటూర్ నాగారం గ్రామానికి చెందిన చెంచయ్య గత కొంత కాలంగా అనారోగ్యానికి గురవగా మెరుగైన వైద్యం చేయించుకునేందుకు సీఎం సహాయనిధి కింద ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోగా అట్టి సిఎం సహాయ నిధి చెక్కు మంజూరుకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, ములుగుజిల్లా బీఆర్ఎస్‌పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి , మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక బలరామ్ నాయక్‌ల చొరవతో రూ. 47.500 విలువగల చెక్కు మంజూరైంది. మంజూరైనటువంటి సిఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డిల సమక్షంలో అట్టి చెక్కును చెంచయ్యకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. ఖాజా పాషా, సప్పిడి రాంనర్సయ్య, కమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, వావిలాల రాంబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, బట్టు రమేష్, పాలకుర్తి విజయ్, బూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన వేళ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో ట్రాఫిక్ మళ్లింపుతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయబడుతాయి. హైదరాబాద్, ఖమ్మం, హుజురాబాద్, ములుగు మరియు అప్లై ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు క్రింది తెలిపిన విధంగా ఆయా మార్గాల్లో ప్రయాణించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారులకు సూచించారు. హుజురాబాద్ వైపు నుండి హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు చింతగట్టు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. అలాగే కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మంకు పోవాల్సి వుంటుంది. వరకాల, ములుగు మార్గాల నుండి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. మరియు కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మం కు వెళ్లవలసి ఉంటుంది. వర్దన్నపేట అప్లై మార్గాల నుండి హైదరాబాద్, కరీంనగర్, ములుగు, పర్కాల, భూపాలపల్లి వెళ్ళే వాహనాలు పున్నేలు క్రాస్ నుండి డైవర్షన్ తీసుకోని ఐనవోలు, కరుణాపురం ఓ. ఆర్. ఆర్ మీదుగా పోవాల్సి వుంటుంది. పైన సూచించిన మార్గాల మీదుగా వారి, వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వుంటుంది. ముఖ్యంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో జరిగే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బహిరంగసభకు వచ్చే వాహనాలు క్రింద తెలిపిన మార్గా లమీదుగా రావల్సి వుంటుంది. హుజురాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు చింతగట్టు వద్ద ఆర్ పైకి ఎక్కి ఉనికిచర్ల క్రాస్ రోడ్, వడ్డేపల్లి చర్చి రిజిస్ట్రేషన్ ఆఫీస్ తెలంగాణ జంక్షన్ వడ్డేపల్లి రోడ్ నుండి సర్క్యూట్ గెస్ట్ హౌస్ వద్ద ప్రజలను దింపి ఖాళీ వాహనాలను ఓల్డ్ బస్ డిపో వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. హనుమకొండ ములుగు భూపాల్ పల్లి నుండి వచ్చే వాహనాలు పెద్దమ్మగడ్డ డైవర్షన్ నుండి కేయూసి జంక్షన్, 100 ఫీట్ల రోడ్ మీదుగా గోపాలపూర్ జంక్షన్ తిరుమల జంక్షన్ ఎక్సైజ్ కాలనీ ఐలాండ్ వద్ద దించి ఖాళీ వాహనాలను ఎక్సైజ్ కాలనీ 1 లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. నర్సంపేట వైపు నుండి వచ్చే వాహనాలు చింతల్ బ్రిడ్జ్ ఆర్టీఏ హంటర్ రోడ్ మీదుగా నీలిమా జంక్షన్ మరియు తెలంగాణ జంక్షన్ వద్ద దింపి తమ వాహనాలను సూచించిన ప్రదేశం లో పార్కింగ్ చేయాల్సి వుంటుంది. మామునూరు నుండి వచ్చే వాహనాలు ఆర్టీఏ జంక్షన్, ఉర్సు గుట్ట సీఎస్ఆర్ గార్డెన్స్ మీదుగా హంటర్ రోడ్ నీలిమా జంక్షన్ మరియు తెలంగాణ జంక్షన్ వద్ద వద్ద దించి ఖాళీ వాహనాలను విష్ణుప్రియ గార్డెన్స్ లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఘనుపూర్ ఆపై మార్గాల నుండి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా ఉనికిచర్ల ఎక్స్ రోడ్ వడ్డేపల్లి చర్చి ప్రశాంతినగర్ పార్క్ తెలంగాణ జంక్షన్ మీదుగా ఏ టు జెడ్ వద్ద దించి ఖాళీ వాహనాలను తెలంగాణ జంక్షన్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఈ ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మీటింగ్ ముగిసే వరకు కొనసాగించబడతాయి. ఈ నెల 19 వ తారీకున సీఎం పర్యటన సందర్భంగా వరంగల్ ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మళ్లింపు మరియు ఆంక్షలు వున్నందున వాహనదారులు అవసరం వుంటే తప్ప తమ వాహనాలను రోడ్ పైకి తీసుకరావద్దని, మరీ ముఖ్యంగా బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ కాలేజ్ పరిసరాల వద్ద కఠినమైన ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. అలాగే 19 వ తేదీన ట్రైసిటీస్ లోకి ఎటువంటి భారీ వాహనాలను ( రెడిమిక్స్ వాహనాలు, డీసీఎం లారీలను )అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.




## ఎంటర్ ప్రైనియర్ రజితను అభినందించిన సెర్ప్ సీఈఓ



**ఐనవోలు,(వర్దన్నపేట) ప్రభాతవార్త:**

మంగళవారం హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన మహిళా శక్తి సంబరాలు, ప్రజా పాలన ఉత్స వాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న సందర్భంగా వరంగల్ డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రత్యేక స్టాల్స్ సోమవారం గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ సీఈఓ దివ్య సందర్శించారు. వర్దన్నపేట మండ లం ఇల్లంద గ్రామానికి చెందిన ఎం టర్ ప్రైనియర్ కొంగ రజితను ఏర్పాటుచేసిన కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ పట్ల సీఈఓ దివ్య సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ డిఆర్డిఓ లు కౌసల్యాదేవి నాగ పద్మజ అడిషనల్ డిఆర్డిఓ లు రేణుకా దేవి, శ్రీనివాస్ డీపీఎంలు చంద్రశేఖర్ దయాకర్ భవాని అనిల్ కుమార్ సరిత అనిత ఏపీఎంలు ధర్మేందర్ సుధాకర్ వేణుగోపాల్ వివిధ శాఖల అధికారులు వరంగల్ హనుమకొండ జిల్లాల సీసీలు కొమురయ్య ప్రశాంత్ రవీందర్ రాజు వనమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాల్లో నిబంధనలకు నీళ్లు...

**కొరవడిన పర్యవేక్షణ**

**కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు**

**సిండికేట్ గా మారిన వైన్స్ నిర్వాహకులు**

**అధిక ధరలకు మద్యం అమ్మకాలు**

**చోద్యం చూస్తున్న అధికారులు**



**ఐనవోలు, నవంబర్18, ప్రభాతవార్త:**

మండలంలో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధ నలను తుంగలో తొక్కి గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు వెలిశాయి. కిరాణా దుకాణం ము సుగులో యజమానులు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ మందు బాబుల జేబులను లూటీ చేస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసా గుతున్న బెల్ట్ షాపులపై సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో వీరి వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతుంది. లైసె న్స్ కలిగిన వైన్స్ టెండర్ దారులు నిబంధనలకు లోబడి విక్రయించా ల్సిన మద్యాన్ని సిండికేట్ గా మారి గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకు ల నుండి డిపాజిట్ రూపంలో కొం త డబ్బును వైన్స్ టెండర్ దారులు తీసుకొని మద్యం విక్రయాలకు అ నుమతులు ఇస్తున్నారనే ఆరోప ణలు ఉన్నాయి. అంతేకాకుండా ల క్షలు పెట్టి మద్యం షాపులను దక్కిం చుకున్న టెండర్ దారులు బెల్ట్ షా పులకు బాహాటంగా ఆటోల ద్వా రా మద్యాన్ని సరఫరా చేస్తూ లా భాలు గడిస్తున్నారు. ఇంత జరుగు తున్నా కూడా పట్టించుకోవాల్సి నఎక్సైజ్ శాఖ అధికారులు చోద్యం చూస్తుండడంతో ఈ దందా మూడు పువ్వు లు ఆరుకాయలుగా కొనసా గుతోంది. బెల్ట్ షాపులపై ఉన్నతాధి కారులు తూతూ మంత్రంగా నామ మాత్రపు దాడులు నిర్వహిస్తున్నా రన్న ఆరోపణలు ఉన్నాయి. సంబం ధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తుకే పరిమితమవు తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యాపారంలో పగలు, రాత్రి ఏ సమ యంలోనైనా మందు దొరుకుతుం డటంతో మందుబాబులకు వరంగా మారింది. మద్యం దుకాణాల్లో విస్కీ, బ్రాండి ఒక క్వాటర్ పై ఎం ఆర్పీ ధర కంటే రూ. 40నుంచి రూ. 50మేర, ఒక బీర్ కు రూ 50 నుండి 60ల వరకు అదనంగా అమ్మి లాభాలు సొమ్ము చేసు కుంటున్నారు. లైసెన్సు దుకాణాల్లో మద్యం అమ్మకాలు చేయాల్సి ఉం డగా, వచ్చిన స్టాక్ వచ్చినట్టే బెల్టు షాపులకు కొంత మంది యాజమా నులు బాహాటంగానే తరలిస్తున్నా రు. ఇంత జరుగుతున్నా కూడా దా డులు చేయాల్సిన అధికారులు దు కాణాల వైపు కన్నెత్తి చూసింది లే దు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి బెల్ట్ షాపులను కట్టడి చే సి, చేతివాటం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.

## కుటుంబ సర్వేలో ఎంపీడీవో వీరేశం



**భీమదేవరపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:**

కుటుంబ సమగ్ర సర్వేలో ఎంపీడీవో వీరేశం పాల్గొన్నారు. సోమవారం రోజున మండల పరిధిలోని భీమదేవరపల్లి ,రత్నగిరి, కొప్పూర్, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటి కుటుంబ సర్వేలో పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని సమాచార సేకరణలో ప్రజలు స్పందించి సహకరిస్తున్నారని ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి రత్నగిరి కొప్పురు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు

## భూపతిపురం అలుగువాగు పనులకు మోక్షం ఎప్పుడో..?

**అధికారులు సందర్శించినప్పటికీ ఆలస్యం ఎందుకు**

**గ్రామస్తులకు నిత్యం రవాణా మార్గంగా ఉన్న వాగు రోడ్డు, వాగుపై వంతెనను తక్షణమే నిర్మించాలి**

**తాడ్వాయి, నవంబర్ 18, ప్రభాతవార్త:**



మండలంలోని భూపతిపురం సమీపంలోగల అలుగువాగు పనులకు మోక్షం ఎప్పుడని రైతులు, గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు . రైతులకు, గ్రామస్తులకు నిత్యం రవాణామార్గంగా ఉన్నటువంటి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా అలుగు వాగు ప్రవహించడం వల్ల దారి దాటలేకపోయేవారు. పొలాలకు వెళ్లే రైతులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే చాలు వాగుదాటలేని పరిస్థితి. ఇటీవల కాటాపురాన్ని మంత్రి సీతక్క సందర్శించిన సందర్భంలో ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే అధికారులను పిలిచి ఆదేశించారు. వారం రోజుల్లో పనులు చేపట్టేందుకు కార్యచరణలోకి రావాలని సూచించారు. రెండు రోజుల క్రితం అధికారులు వాగును సందర్శించి పరిశీలించి వెళ్లారని గ్రామ పెద్ద మనుషులు తెలిపారు. ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వం దృష్టికి పంపిస్తామని తెలిపినట్లు చెప్పారు. కానీ ఇప్పటి వరకు అధికారులు రాలేదని తెలిపారు. అధికారులు వస్తారని గ్రామస్తులంతా ఎదురు చూస్తున్నట్లు తెలుపుతున్నారు. ఇంకా నిర్లక్ష్యం చేస్తే మరోసారి మంత్రి సీతక్కను కలిసి అధికారుల నిర్లక్ష్యాన్ని ఆమె దృష్టికి తీసుకెళతామన్నారు. రోడ్డులేక ,వంతెన కూడా నిర్మించకపోవడంతో ఈ అవస్థలు ఇంకెన్నాళ్లు పడతామని భూపతిపురం గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

## ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :**

వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తరహాలో ఒక హెరిటేజ్ సిటీగా రెండవ రాజధాని నగరంగా అభివృద్ధి చేస్తామనే హామీని రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా. తిరునహరి శేషు విజ్ఞప్తిచేశారు. సీఎం వరంగల పర్యటన నేపథ్యంలో శేషు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతోపాటు ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు నిధులు విడుదల చేయడానికి జీవో ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. వరంగల్ నగరానికి మాస్టర్ ప్లాన్ ఆమోదం నగరంలో పేదలకు పదివేల ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు స్మార్ట్ సిటీ పనులను వేగంగా పూర్తి చేయడం, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణం పూర్తి చేయడం, కాజీపేట రైల్వే డివిజన్, శిల్పారామం, కాకతీయ మ్యూజియం ఏర్పాటు, సైనిక్‌స్కూల్, భద్రకాళి కారిడార్, రీజనల్‌రింగ్ రోడ్ ఏర్పాటుతోపాటు ఐటీ ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు సిద్ధంచేసి వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండవ రాజధాని తరహాలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాలోని లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం, నవాబుపేట, దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు, సింగరాజుపల్లి, దేవరుప్పుల, కొత్తవాడ గ్రామ పంచాయతీలలో ఐకేపీ పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సోమవారం సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీచేసి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి ఇప్పటివరకు వచ్చి



ధాన్యం వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ధాన్యం బస్తాల లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు సరైన విధంగా ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా రైతుల ఖాతాల్లోకి సకాలంలో కొనుగోలు నగదు జమవుతుందని తెలిపారు. పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

బచ్చన్నపేట, నవంబరు 18 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేను మండలంలోని అన్ని గ్రామాల్లో పకడ్బందీగా పూర్తి చేయాలని డీపీవో స్వరూపరాణి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను వారు పరిశీలించి మాట్లాడారు. సర్వేను ప్రతీ ఎన్యుమరేటర్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ మల్లికార్జున్, ఎన్యుమరేటర్ రజని సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన గ్రూప్-3 పరీక్ష జవాబుపత్రాలు

జనగామ టౌన్, నవంబరు 18 ప్రభాతవార్త :



గ్రూప్-3 పరీక్షకు సంబంధించిన పేపర్ 1, 2, 3లకు సంబంధించిన జవాబుపత్రాలను హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. సోమవారం జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష సజావుగా జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రభుత్వ వాహనంలోఎక్కించి సీల్‌వేసి అత్యంత జాగ్రత్తగా హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. ఈకార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, డీఈవో కె.రాము, సంబంధిత అధికారులు, పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10వ జోనల్ మీట్ క్రీడలలో ప్రతిభ

పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రం సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామంలో జరిగిన పదవ జోనల్ మీట్ క్రీడలలో మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని ఖోఖో అండర్ 14, 17,19ప్రథమ బహుమతి, వాలీబాల్ అండర్ 17ద్వితీయ బహుమతి, కబడ్డీ అండర్ 17, 19 ప్రథమ బహుమతి, టెన్నికాయిట్ అండర్ 14, 17ప్రథమ బహుమతి బాలబ్యాడ్మింటన్ అండర్ 17 ప్రథమ బహుమతి, అథ్లెటిక్స్‌లో హాసిని 1500మీటర్స్ ద్వితీయ బహుమతి, 3కె ప్రథమ బహుమతి, 800మీటర్ల ద్వితీయ బహుమతి నాగపూజిత 600 మీటర్ల ద్వితీయ బహుమతి హై జంప్ ప్రథమ బహుమతి కె.సింధు 200 మీటర్ల ప్రథమ బహుమతి, 100మీటర్ల ప్రథమ బహుమతి అనూహ్య 3కె ప్రథమ బహుమతి, క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.స్వరూప, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :



ఈ నెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లుగా ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కుడు రాములు ముదిరాజ్ అన్నారు. మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య ముదిరాజ్ అధ్యక్షతన పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో దినోత్సవ వాల్‌పోస్టర్‌ను ముదిరాజ్ మహాసభ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ గత పదేళ్లుగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తున్నామని అన్నారు. పల్లెపల్లెకు ముదిరాజుల జెండాను ఎగురవేయాలని అన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని అన్నారు. కార్యక్రమంలో నీరటి చంద్రయ్య, మామిళ్ల లక్ష్మణ్, దాసరి మధు, నీరటి సోమయ్య, సత్తయ్య, మామిడ్ల సోమయ్య, దాసరి యాకయ్య పాల్గొన్నారు.

## నేడు సీఎం సభకు తరలివెళ్లనున్న స్వయం సహాయకసభ్యులు

జనగామ టౌన్, నవంబరు 18 ప్రభాతవార్త :

నేడు(మంగళవారం) సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడానికి జనగామ జిల్లానుంచి 4455మంది స్వయం సహాయక సభ్యులు 99బస్సులలో మంగళవారం ఉదయం 9గంటలకు హన్మకొండకు తరలివెళ్లనున్నట్లు డీఆర్‌డీవో పీడీ వసంత ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వర్యుల చేతులమీదుగా బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం ఉంటుందన్నారు. హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్‌కు సంబంధించినవి అలాగే సెంబర్టికి చెందిన బ్రాస్ వస్తువులతో ఆర్ట్స్ కాలేజీలో ఇప్పటికే స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు పీడీ తెలిపారు.

## రేవంత్‌రెడ్డి గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

పాలకుర్తి, నవంబరు 18 ప్రభాతవార్త :




పాలకుర్తి మండలకేంద్రంలో కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామ గిరిజన రైతులకు మద్దతు తెలుపుతూ పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని చౌరస్తాలో కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామ గిరిజన రైతులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ పాలకుర్తిలో భారీ ఎత్తున నిరసన తెలిపారు. మాజీ టీఎస్ జీసీసీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, ఒయు జేఏసీ వైస్‌చైర్మన్ రాజేష్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జ్యోతినాయక్, మాజీ ఎంపీపీ కొడకండ్ల ధరావత్ యాకూబ్‌నాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బానోతు మహేందర్‌నాయక్, యువజన నాయకులు లకావత్ నాగరాజు, లకావత్ వెంకట్, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు పాల్గొన్నారు.

## మహిళ శక్తి ఉత్సవాల గురించి అవగాహన

బచ్చన్నపేట, నవంబరు 18 ప్రభాతవార్త :

రచన మండల సమైక్య బచ్చన్నపేట కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్షతన ప్రతీక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీపీఎం వినతరెడ్డి హాజరయ్యారు. మహిళా శక్తి ఉత్సవాల గురించి అన్ని అంశములు చర్చించి అందరికి అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఎంఎస్ వోబి సభ్యులు సీసీ లు నర్సింహులు, విజయలక్ష్మీ, సత్యనారాయణ, తిరుమల, నర్సింహులు, ఎంఎస్ఎ రవి, కంప్యూటర్ ఆపరేటర్ నవీన్, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త :



నేడు వరంగల్‌లో నిర్వహించిన భారీ బహిరంగసభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లింగాలజగదీష్ చందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవిగౌడ్ అధ్యక్షతన వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నేడు వరంగల్‌లో జరగబోయే సీఎం రేవంత్‌రెడ్డి సభకు రఘునాథపల్లి నుంచి మూడువేల మందిని తరలించాలని, ప్రతీ ఒక్క కార్యకర్త అంకుటిత దీక్షతో పనిచేసి సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నామాల బుచ్చయ్య, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజయ్యను విమర్శించే నైతిక హక్కు శ్రీహరికి లేదు..

రఘునాథపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌రాజయ్యను విమర్శించే స్థాయి నైతికహక్కు కడియం శ్రీహరికి లేదని బీఆర్ఎస్ యువజన నాయకుడు ఎడ్ల దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరి విమర్శించే ముందు టీఆర్ఎస్‌పార్టీలో కార్యకర్తల కష్టం మీద ఎమ్మెల్యేగా గెలిచి కన్నతల్లి లాంటి కార్యకర్తలను పార్టీని మోసం చేసిన చరిత్ర కడియం శ్రీహరి అని దుయ్యబట్టారు. ఘన్‌పూర్ ప్రజలందరికి తెలుసునని మీరు మీ కార్యక్రమాలే రాజయ్యపైన వచ్చిన ఆరోపణలను గుర్తు చేసుకోవాలన్నారు. ఏ పార్టీలో ఉన్నా గ్రూప్ రాజకీయాలే ఉంటాయి. టీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు అదే ఇప్పుడు కూడా పాత కాంగ్రెస్ నాయకులను ఎలా ఇబ్బంది పెడుతున్నావో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీనామాతో తెలుస్తుందన్నారు. మీరు ఎప్పుడు కూడా రాజయ్యమీద పోటీచేసి గెలువలేదని, దమ్ముంటే ఒకసారి రాజయ్యమీద పోటీచేసి గెలిచి మాట్లాడాలని, రాజయ్యను విమర్శిస్తే ఊరుకోమన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

*నల్లబెల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఎంఆర్‌పిఎస్ నల్లబెల్లి మండల మాదిగల ధర్మయుద్ధ మహాసదస్సు నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దళితరత్న మందకుమార్‌మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు వేల్పుల సూరి, మున్నూరు కాపు మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు మండల సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలి, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా



తెలంగాణ నిలబెడుతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టీచర్ పోస్టుల్లో 80శాతంకు పైగా మాలలకే చెందాయని అన్నారు. రేవంత్‌రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాటలకు దోచిపెడుతున్నాడని అన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదు అని ప్రశ్నించారు. కమటీలు ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి. అప్పటి వరకు ఉద్యోగ నియమకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు తడుగుల విజయ్‌మాదిగ, మహాజన సోషలిస్టు నర్సంపేట నియోజకవర్గం కో కన్వీనర్ పనికి కోర్నలు, మనుగొండ ప్రసాద్, జన్ను జయరాజు, బొట్ల ప్రతాప్, బొట్ల మొగిళి, బొమ్మకంటి అనిల్, శ్యామ్, అడ్డా రాజు, నవీన్, అశోక్, అరుణ్, సూరయ్య, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన గీతాంజలి డిజీ స్కూల్ విద్యార్థులు

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



కరాటే ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్‌ను గీతాంజలి డిజీ స్కూల్ విద్యార్థులు సాధించారు. రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్-2024 మానుకోట కరాటే అకాడమిక్‌చే నవంబర్ 17 ఆదివారం రోజున పాత కలెక్టర్ కార్యాలయం, మహబూబాబాద్ నందు నిర్వహించిన పోటీలో గీతాంజలి డిజీ స్కూల్ సాయి మన్వీత, సంకీర్తన విద్యార్థులు ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్, శ్రీవర్షిత ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్, అశ్వితతేజ్, స్నేహిత, భవిత మూడవ స్థానంలో నిలిచి బ్రౌన్జ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఏఆర్పాటు చేసిన అభినందన సభలో గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని విజేతలను, కరాటే మాస్టర్ వెంకన్న నాయన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్, సీనియర్ ఉపాధ్యాయులు రాజేందర్, మహేష్, గణేష్, పిఈటీలు అజయ్, వసుంధరలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా చాకిలం కృష్ణమూర్తి శారద, బాదం విజయ్‌కుమార్ వనితల పెండ్లి రోజులు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపితి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజీనేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజుతో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, మాలదార స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మార్కెట్‌ను సందర్శించిన బిట్స్ స్కూల్ విద్యార్థులు

*నర్సంపేట, నవంబర్ 18,ప్రభాతవార్త*



బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ద స్కూల్ ప్రి ప్రైమరీ విద్యార్థులు సోమవారం ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా అంగడి సెంటర్‌లో గల కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో విక్రయిస్తున్న పలు రకాల కూరగాయలను చూస్తు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవన విధాన భోజనంలో తప్పని సరిగా కూరగాయలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి రోజు కూరగాయలు తినడం ఎంతో ప్రయోజకరమన్నారు. దీర్ఘకలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి కూరగాయలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కూరగాయాలలో ఫైబర్ అధికంగా కేలరీలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి గురించి తెలుసుకోవడంతో పాటు మార్కెట్‌లో కూరగాయాలు విక్రయిస్తున్న తీరు మరియు ప్రతి ఒక్క కూరగాయల యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ జి.భవాని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారి ఆర్థిక అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని తహసిల్దార్ ఫణికుమార్ అన్నారు. ఇందిరా మహిళా సంబరాలలో భాగంగా మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక సభను సమైక్య అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న తహసిల్దార్ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, సంఘటితంగా, ఆర్థికంగా, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మార్గదర్శకంగా ఉంటూ మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా అందించే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నర్సంపేట మెడికల్ కాలేజీలో మిల్క్ పార్లర్ జనరల్ స్టోర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొదటిసారిగా బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ మదర్ యూనిట్‌ను గ్రామాలలో సభ్యులకు పెరటికొల్ల యూనిట్లను ఏర్పాడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు, ఏఎస్ఐ లక్ష్మణామూర్తి, ఏపిఎం ఈశ్వర్, సీసీలు వివోఏలు, మహిళా సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

## -ఎంపిడివో శ్రీనివాస్

*నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త*



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ఎంపిడివో శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహేశ్వరంలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సర్వేలో సమగ్రమైన సమాచారిన్న సేకరించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా సర్వేను పూర్తి చేయాలని నిర్ధిష్ట సమయానికి ప్రభుత్వానికి నివేదిక అందించడం కోసం సిద్ధంగా ఉండాలన్నారు. ఆయనతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జయముఖిలో జాతీయ ఫార్మసీ వేడుకలు

*చెన్నారావుపేట,నవంబర్ 18, ప్రభాతవార్త*




మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలని కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాల 2024 యొక్క థీమ్ థింక్ హెల్త్ థింక్ ఫార్మసీ అనుగుణంగా ఈ వారం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సినదిగా హితభోద చేశారు. తదుపరి కళాశాల అధ్యాపకురాలు శ్వేత విద్యార్థినీ విద్యార్థులచే ఫార్మసిస్ట్ ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, నవంబర్ 18, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో భాగ్యలక్ష్మి గ్రామాఖ్య సంఘం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, దొడ్డ విజయ్, తాల్లూరి నర్సింహాస్వామి, మార్కెట్ సెక్రటరి కృష్ణ, మీనన్ రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మధుకర్‌రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, వనం యాకంతం, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పునరావృతం కాకుండా పనిచేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 15 ఫిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..

చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## కొండ దిగిన వెంకన్న అర్చకుల ఇంటికి చేరిన వెంకటేశ్వర స్వామి

**ముగిసిన బుగులోని జాత రచివరి**

**రోజు భారీగా తరలి వచ్చిన భక్తులు**

ప్రభాతవార్త,రేగొండ :



బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఐదు రోజులపాటు వైభవంగా సాగింది. గురువారం ఆలయ అర్చకులు కురుమచలం వెంకటేశ్వర్ల ఇంటి నుంచి స్వామిని గుట్టకు చేర్చడంతో జాతర ప్రారంభమైంది. మండలంలో నుంచి కాకుండా ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పరకాల, వరంగల్, హుజరాబాద్, జమ్మికుంట, మంతిని, కాటారం ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తుల తరలి వచ్చి ముక్కులు సమర్పించుకున్నారు. చివరి రోజు సోమవారం సాయంత్రం స్వామివారి కి ఆలయ అర్చకులు కురుమచలం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై నుంచి ప్రత్యేక పల్లకి సేవలో డప్పు చప్పుళ్ళు, వేదమంత్రోచనాల నడుమ ఊరేగింపుగా తిరుమలగిరి గ్రామంలోని అర్చకుల ఇంటికి చేర్చడంతో జాతర ముగిసింది. వేలాది మంది బుగులోని జాతరకు వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులు బంధుమిత్రులతో కలిసి ముక్కులు సమర్పించి విందు వినోదాల్లో పాల్గొన్నారు. సింగరేణి పర్స నల్ మేనేజర్ మారుతి బుగులోని జాతరకు వచ్చి వెంకటేశ్వర స్వామికి ముక్కులు సమర్పించారు. సింగరేణి పర్స నల్ మేనేజర్ మారుతికి జాతర కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, ఈవో శ్రీనివాసులు శాలువాతో సన్మానించారు. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని జాతర కమిటీ సన్మానించింది. జాతర విజయవంతం చేసిన పోలీసులకు, అధికారులకు బుగులోని జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, ఈవో శ్రీనివాసులు శాలువలతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ధర్మకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, తిరుమలగిరి గ్రామస్తులు పాల్గొన్నారు. జాతరలో ఏర్పాటు చేసిన హుండీలను జాతర ప్రాంగణంలో ఉన్న రూములో భద్రపరిచినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీలను నేడు లెక్కిస్తామని ఆయన తెలిపారు.

## 20 కింటల్లా పీడీఎస్ బియ్యం పట్టివేత

**లాక్ ఓపెన్ చేసి రైస్ మిల్లులో తనిఖీలు చేసిన అధికారులు**

ప్రభాతవార్త, రేగొండ :



శనివారం రాత్రి రేషన్ బియ్యం ఉన్నాయన్న సమాచారంతో మండల కేంద్రంలో ఉన్న రైస్ మిల్లుకు విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు తాళం వేసి సిజ్ చేసిన విషయం తెలిసిందే. కాగా సోమవారం విజిలెన్స్ సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రైస్ మిల్లుకు లాక్ ఓపెన్ చేసి తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా రైస్ మిల్లులో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఏడు కింటన్ల పరం దొరికినట్లు అధికారులు తెలిపారు. దీంతో సిక్స్ ఏ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మండల డిప్యూటీ తాసిల్దార్ రజాక్, ఆర్ ఐ నరేష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. పిడిఎఫ్ బియ్యం దందా చేస్తే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-త్వరలో స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు**

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటులో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు రావాలని, తద్వారా మీయొక్క గ్రామాల్లో, వాడల్లో, కాలనీల్లో నేరాల నియంత్రణతో పాటు అసాంఘీక కార్యక్రమాలు జరుగకుండా వీలుంటుందని అన్నారు. కావున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాల కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డిఎస్పీ పిలుపునిచ్చారు. అదేవిధంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం వివిధ కమిటీల నుండి రూ.10లక్షల11వేల648 నిధులు సమకూరినట్లు తెలిపారు. ఇందుకుగాను స్టేషన్‌లో త్వరలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కమిటీ వారితో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేపించి అమౌంట్ సంబంధిత సీసీటీవి కెమెరాల టెక్నీషియన్‌కి కమిటీ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగతా యూనియన్స్ వారితో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన వారిలో కిరాణ వర్తక సంఘం నుండి రూ.2,01,116/-, మెడికల్ అసోసియేషన్ నుండి రూ.2,00,016/-, ఫెర్టిలైజర్ అసోసియేషన్ నుండి రూ.1,00,000/-, బ్రిక్స్ అసోసియేషన్ నుండి రూ.33,000/-, బట్టల వర్తక సంఘం నుండి రూ.50,000/-, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య రూ.25,000/-, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ రూ.21,000/-, కామిడి శ్రీనివాసన రెడ్డి, వెంకటరెడ్డి రూ.30,000/-, ఆర్ఎంపి, పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ నుండి రూ.50,000/-, గృహ నిర్మాణ మెటీరియల్ యూనియన్ నుండి 50,000/-, కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ రూ.21,500/-, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి రూ.10,000/-, ఎలక్ట్రానిక్స్ హోంనీడ్స్ నుండి రూ.51,000/-, బైక్ షోరూమ్స్ నుండి రూ.25,000/-, ఐచర్, జాన్‌డీర్ షోరూం నుండి రూ.15,000/-, బజాజ్ షోరూం దండ ప్రశాంత్ రెడ్డి రూ.10,116/-, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నుండి రూ.50,000/-, కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్ రూ.10,000/-, కంగన్‌హాల్ అసోసియేషన్ నుండి రూ.33,000/-, కాటారం ఆదర్శనగర్ కాలనీ నుండి రూ.21,000/-, పిఏసిఎస్ డైరెక్టర్ చీమల సత్యం రూ.5,000/-లు సహకరించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన వారికి పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా కమిటీల సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## జాతీయ రహదారిపైన వాహనాల రుసుము వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన మేకల మహేష్**

కాళేశ్వరం(కాటారం), నవంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పుణ్యక్షేత్రం అభివృద్ధి దృశ్య ప్రభుత్వం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో కాళేశ్వరం ఆలయానికి వచ్చే వాహనాలకు పార్కింగ్ రుసుము వసూలు టెండర్ నిర్వహించిందని ఆ టెండర్ లో నెగ్గిన వారు కాళేశ్వరం వచ్చే వాహనాలకే రుసుము వసూలు చేయాలని అంతే కాకుండా గ్రామ పంచాయతీ పరిధిలోనే రుసుము వసూలు చేయాలని అలా కాకుండా జాతీయ రహదారి పైన ఇసుక లారీలకు ఇతర భారీ వాహనాలకు రుసుము వసూలు చేస్తున్నారని సోమవారం ప్రజావాణిలో కాళేశ్వరం గ్రామానికి చెందిన యువకులు మేకల మహేష్, రెవెల్లి రాకేష్ ఇతరులు కలెక్టర్ రాహుల్ శర్మకి ఫిర్యాదు పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ నిభందనలకు అతిక్రమించి రుసుము వసూల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీగా రాజేందర్

భూపాలపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రెటరీగా భూపాలపల్లి ఏరియా కు చెందిన పసునూటి రాజేందర్ ను నియమిస్తూ ఆ యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు సెంట్రల్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న పసునూటి రాజేందర్ ను జనరల్ సెక్రెటరీగా నియమించారు. కాగా తన నియామకం కు సహకరించిన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక క్షేత్రంలో 32 సంవత్సరాల పాటు సుదీర్ఘ అనుభవం కలిగిన టి రాజేందర్‌కు ఐఎన్‌టిసి లో సముచిత స్థానం లభించడం పట్ల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శనగర్ కాలనీ వాసులు

**-సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.21,000 అందజేత**

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



సేవా కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శగనర్ కాలనీ వాసులు మరో అడుగు ముందుకేసి సీసీ కెమెరాల ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఆదర్శనగర్ కాలనీ వాసులు స్వచ్ఛంధంగా రూ.21,000/-లను కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌లకు అందజేశారు. ఈసందర్భంగా సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్‌లు మాట్లాడుతూ ఆదర్శనగర్ కాలనీవాసులను అభినందించారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సులువుగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటులో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఆదర్శనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

**-తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోటయ్య**

*బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:*



ఆదివాసిల హక్కులను పాలకులు కాలరాస్తున్నారని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోటయ్య అన్నారు. సోమవారం స్థానిక అన్నపూర్ణ రైస్‌మిల్ ఆవరణలో ఆదివాసి హక్కుల తుడుందెబ్బ జిల్లా నాయకులు జనార్ధన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలైనా ఆదివాసిల హక్కులను పాలకులు హరిస్తూనే ఉన్నారన్నారు. పాలకులకు ఆదివాసిల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్టిజాబితాలో నాయకపోడు జాతి దుర్భర జీవితం గడుపుతూ నివసించడానికి కూడా ఇల్లులేని స్థితిలో ఉన్నారన్నారు. ఎస్టి జాబితాలో ఇతర రాష్ట్ర వలస కులాలను కలిపి మా హక్కులను హరించారన్నారు. పాలకులు వారి ఓటు బ్యాంకు కోసం ఇతర కులాలను, ఉపకులాలను ఎస్టిజాబితాలో చేర్చడం దుర్మార్గం అన్నారు. ఆదివాసి సంఘాల పేరుతో ఆదివాసీలను మోసం చేస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఆదివాసిల హక్కుల సాధనకై ప్రతి ఒక్క ఆదివాసి పోరుబాట పట్టాలని ఆదివాసీలకు పిలుపునిచ్చారు. అనంతరం బయ్యారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివాసి హక్కుల తుడుందెబ్బ సంఘం మండల అధ్యక్షునిగా వట్టం సారయ్య, ప్రధాన కార్యదర్శిగా తాటి లక్ష్మిపతి, ఉపాధ్యక్షులుగా కిన్నెర అర్జున్, కార్యవర్గ సభ్యులుగా వీరన్న, రామకృష్ణ, సురేందర్, వెంకన్న, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఆపదలో అపద్భాందవుడు కిషన్‌నాయక్

**-శిష్యుని కుటుంబానికి చేయూత**

*మహబూబాబాద్ టౌన్,నవంబర్18,ప్రభాతవార్త:*



తన వద్ద విద్యాబుద్దులు నేర్చుకున్న శిష్యుడు ఇటీవల మృతిచెందడంతో రిటైర్డ్ ఉపాధ్యాయులు, గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్ 50కేజిల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శిష్యుడు మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన వల్లాల వీరభద్రి ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు 50కేజిల బియ్యాన్ని అందజేశారు. శిష్యుని కుటుంబానికి చేయూతనందించడంతో పలువురు ఆపదలో ఆపద్భంధవుడు కిషన్‌నాయక్ అని పలువురు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్18,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 9,10వ వార్డులో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లలో ధాన్యం విక్రయించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అధికారి తిరుపతిరెడ్డి, వార్డు కౌన్సిలర్ హరినాయక్, భూక్య శ్రీను, మండల ఉపాధ్యక్షులు ఉపేంద్రమ్మ, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తోట మల్లయ్య, చిట్టిమల్ల శ్రీను, రాంశెట్టి ఉప్పలయ్య, శంతన్ రామరాజు, మెప్మా డిఎంసి విజయ, సిఎల్ఆర్‌పి ఉమ, రైతులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

*మహబూబాబాద్‌రూరల్,నవంబర్18,ప్రభాతవార్త:*





తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షునిగా కొత్తూరు(సి) పాఠశాలలో పనిచేస్తున్న ఇస్లావత్ లచ్చిరాంను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా తొర్రూరు మండలం అమ్మపాలెం పాఠశాలలో పనిచేస్తున్న తుమ్మ వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కోశాధికారిగా సమ్మెట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లుగా బాలాజీనాయక్, అనితదేవిలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల పరిశీలకులుగా రాజభాను చంద్రప్రకాష్, ఎన్నికల అధికారులుగా రాజేందర్, మధులు వ్యవహరించారు. ఎన్నిక అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లచ్చిరాంనాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రధానోపాధ్యాయులకు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే అవార్డుకు ఎంపికైన రాజేందర్‌గౌడ్

*మహబూబాబాద్,నవంబర్18,ప్రభాతవార్త:*



మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు-2024 సంవత్సరానికి గాను బిసి రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించారు. ఈ మేరకు అవార్డు కమిటీ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని సోమవారం హైద్రాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమికి అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్.సి, ఎస్టి, బిసి, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. ఆహ్వాన పత్రం అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు యం.యం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల, విష్ణు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ముంజాల రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హామిలను అమలు చేయాలి

*మరిపెడ,నవంబర్18,ప్రభాతవార్త:*



గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. సోమవారం నిర్వహించిన 11వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒక డిఏ అమలు చేయడం బాధాకరం అన్నారు. యుటిఎఫ్ అనేది ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి కుటుంబాలను సైతం కష్టకాలంలో ఆదుకుంటుందని ఆర్థికంగా తొడ్పాటు అందించడం యుటిఎఫ్ సామాజిక బాధ్యతకు నిదర్శనం అన్నారు. బదిలీలు, పదోన్నతుల కేసం చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. జీవో 25ను వెంటనే రద్దు చేయలని లేనియెడల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా బరిలో నిలిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యాకుబ్, నామా వెంకటేశ్వర్లు, జనార్ధనాచారి, రాంచంద్రు, మురళీకృష్ణ, గోవర్ధన్, ప్రభాకర్, యాకయ్య, లాల్‌చంద్, దేవ్లా, రామకృష్ణ, ఉప్పలమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

*కురవి,నవంబర్18,ప్రభాతవార్త:*



బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయలని ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, గిరిజన సంఘం నాయకులు మాలోతు కిషన్‌నాయక్‌లు కోరారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారు కార్యాలయంలో ఆర్.ఐకి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది దళితుల పిల్లలు, 6వేల మంది గిరిజనుల పిల్లలు చదువుకుంటున్నారన్నారు. ప్రతి సంవత్సరం ఫీజులు చెల్లించాల్సిన ప్రభుత్వం చెల్లించకుండా గిరిజన విద్యార్థుల పట్ల తీవ్ర వివక్ష చూపుతుందని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద బకాయి పడ్డ 175కోట్ల రూపాయలను చెల్లిందచే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టివిఎస్ జిల్లా అధ్యక్షునిగా వీరేష్‌నాయక్

*చిన్నగూడూరు,నవంబర్18,ప్రభాతవార్త:*



ఎన్‌టివిఎస్ జిల్లా అధ్యక్షునిగా ధర్మసోత్ వీరేష్‌నాయక్ సోమవారం నియామకం అయ్యారు. సందర్భంగా ఎన్‌టివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామన్ననాయక్ మాట్లాడుతూ వీరేష్‌నాయక్ నవతెలంగాణ విద్యార్థి సంఘంలో గత పది సంవత్సరాలుగా వివిధ హోదాలో పనిచేశారని అన్నారు. జిల్లాలో ఎన్‌టివిఎస్ బలోపేతానికి కృషిచేయడంతో వారి శ్రమను గుర్తించి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బర్త్‌డే వేడుకలు

*మరిపెడ,నవంబర్18,ప్రభాతవార్త:*



మున్సిపాలిటి పరిధిలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కారంపూడి శ్రీమతి ఆధ్వర్యంలో చిన్నారులకు పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్ మాధవి, రుబీనాబేగం, అన్వర్, షమీం, లక్ష్మి, కలమ్మ, యాకూబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్ష

*మహబూబాబాద్,నవంబర్18.1*

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మహబూబాబాద్ జిల్లాలో పేపర్ -3 పరీక్షకు 7592మంది విద్యార్థులకు గాను 4321మంది హాజరవగా 3271మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు. మొత్తంగా 56.91శాతం మంది విద్యార్థులు గ్రూప్-3 పరీక్షకు హాజరైయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్

*బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:*



మండలంలోని రైతుసహాకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్‌ను బయ్యారం తహశీల్దారు బి.విజయ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్లలో రైతులకు మౌలిక వసతులు, ముందస్తు జాగ్రత్తగా అనుకోకుండా అకాల వర్షాలు, తుఫాన్‌లు పడే అవకాశం ఉన్నందున రైతులకు వరిధాన్యంపై టార్పలిన్‌లు సమకూర్చి ధాన్యం తడువకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రైతు సహకార సంఘం సిబ్బంది సిఈవో అపర్ణ, సతీష్, సరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

*చిన్నగూడూరు,నవంబర్18,ప్రభాతవార్త:*



వ్యవసాయ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని అఖిలభాతర ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 45కోట్ల బడ్జెట్‌లో గాని, రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల కోట్ల బడ్జెట్‌లో వ్యవసాయ కూలీలకు ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరకుల ధరలతో కూలీలు జీవనం కష్టతరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నవంబర్ 20 నుండి డిసెంబర్ 2వరకు నిర్వహించే ఆందోళనలో ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహేందర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, నారాయణ, జానీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*

ప్రజాపాలనలో ప్రజలకిచ్చిన హామీలను సమయానుకూలంగా అమలు చేస్తు ప్రజల మన్నలను పొందుతున్న తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలను చేయడం మానుకోవాలని కాంగ్రెస్‌పార్టి మండల కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, శ్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత శంషాద్‌బేగం హితవు పలికారు. స్థానిక మండల కాంగ్రెస్‌పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ మూసినది నీటి శుద్ధీకరణతో పాటు సుందరీకణ గొప్పసంకల్పంతో ప్రతిష్టాత్మకంగా లక్ష్యం నెరవేర్చాలనే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, దీనికి బిజెపి, టిఆర్‌ఎస్‌లు కుముక్కై విషరాజకీయాలకు పూనుకుంటుందని ఆరోపించారు. గవిచర్ల ఘటనలో ప్రజలు ఉద్వేకపరిచే విధంగా సమస్యను రాజకీయం చేయాలని చూస్తున్నట్లు, అభివృద్ధిని అడ్డుకుంటు ప్రజలను తప్పు తోవపట్టించే నీచపురాజకీయాలకు పూనుకుంటే సహించేది లేదన్నారు. గత ఐదేళ్ళలో గుర్తుకు రాని గిరిజనుల అభివృద్ధి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్‌కు నేడు గుర్తుకు రావడం, టిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులపై దాఢిచేసినప్పుడు ఎందుకు ప్రశ్నించి మాట్లాడలేదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించకుండా తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడం సమంజసం కాదని అందుకు ప్రజలే గుణపాఠం చెప్తారని సూచించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బాణోత్ హాతీరాంనాయక్, యూత్‌కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, పిల్లలమర్రి వీరస్వామి, ఏసుమల్ల రాజశేఖర్, పాలేరు వెంకటేశ్వర్లు, భీముడు నాయక్, గులగట్టు బాబు, బొడ్డు నరసింహారావు, తదితరులున్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ ఎడ్యుకేషన్‌కు ఎంపికైన పుల్లూరు చిన్నారి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో మండల పరిధి పుల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అదేగ్రామానికి చెందిన రేగుల సంజన హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ ఎడ్యుకేషన్ సాదిషా ఫౌండేషన్ తరుపన ఉచిత విద్యకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు పి.సురేష్‌బాబు తెలిపారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, మోడల్‌స్కూల్, కస్తూరిబాగాంధి పాఠశాలలో విద్యనభ్యసించే 10వ తరగతి విద్యార్థులు మాత్రమే ఈపరీక్షలు రాయడానికి అర్హులని, ఈనెల10న ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, గుంటూరు, నాందేడ్ జిల్లాలలో సాదిషా ఫౌండేషన్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని సూచించారు. ప్రతిభ కనబరిచి ఎంపికైన రేగుల సంజనకు సాదిషా ఫౌండేషన్ ద్వారా ప్రముఖ ప్రవేటు కళాశాలలో ఉచితంగా ఇంటర్‌మీడియేట్ విద్యను అందిస్తారని పెర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల ప్రతిభను వెలికితీసి విద్యార్థులకు ఉచితంగా విద్యనందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన సాదిషా ఫౌండేషన్‌కు పాఠశాల ఉపాద్యాయులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినిని పరీక్షకు సన్నదం చేసి ప్రోత్సహించిన పాఠశాల గణితం ఉపాద్యాయులు భూక్య రమేష్‌ను, విద్యార్థిని సంజన,లకు పాఠశాల ప్రదానోపాద్యాయులు సురేష్‌బాబు, తల్లిదండ్రులు, ఉపాద్యాయులు అభినందినలు తెలిపారు. ప్రతిభ అనేది ఏఒక్కరి సొత్తు కాదని నిరూపించి ప్రభుత్వ పాఠశాలల పేరును నిలబెట్టిందని ప్రధానోపాద్యాయులు సురేష్‌బాబు అన్నారు.

## నేటి ఇంధిరాగాంధి జయంతిని విజయవంతం చేయండి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నెహ్రు సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న మాజీప్రధాని ఇంధిరాగాంధి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల కాంగ్రెస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ మండా రాముగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఘనంగా నిర్వహించనున్న ఇంధిరాగాంధి జయంతి వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్‌పార్టి నాయకులు, ప్రజాప్రతినిధులు. పార్టి అనుబంధ సంఘాల నాయకులు, పార్టికార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు, యువజన సంఘం నాయకులు, యూత్‌నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలి

*గార్ల, నవంబర్18 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మెరుగైన వైద్యసేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు డాక్టర్ హనుమంతరావు కోరారు. కాలేయ వ్యాధితో బాధపడుతున్న మండల పరిధి పుల్లూరు గ్రామానికి చెందిన 54యేండ్ల వ్యక్తికి చికిత్స అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కాలేయ వ్యాధిగ్రస్తుడు పొట్టలో నీరుచేరి ఆయాస పడుతు ఆసుపత్రికి రావడంతో వెంటనే చేర్చుకొని చికిత్స ప్రారంభించి పొట్టనుండి 1.5లీటర్ల ఫ్ల్యూయిడ్ తీసివేయడంతో ఉపశమనం పొందాడని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎం.స్వాతి, శైలజ, పెషంటు కేర్ మొనాలిసా, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## వరికొయ్యలు తగలపెట్టొద్దు

*ఇనుగుర్తి,నవంబర్ 18, ప్రభాతవార్త*



రైతులు వరికోసిన వరికొయ్యకాలును తగులబొట్టొద్దని,బాస్వరం చల్లితే కుల్లి ఎరువుగా తయారౌతుందని ఈ ఎరువు రైతు పంటకు ఎంతో మేలు చేస్తున్నందున రైతులు వరికొయ్యలను తగులపెట్టొద్దని స్థానిక ఎంఏఓ భూక్య మహేందర్ అన్నారు.మండలంలోని చిన్ననాగారం గ్రామంలో వరికోసిన పంటపోలాలను సోమవారం సందర్శించి రైతులతో మాట్లాడుతూ...నేలలో ఉండే సహజ పోషకాలు సూక్ష్మజీవులు నశిస్తాయని వరికొయ్యలను,కాల్చేయడం ద్వార పర్యవరణ హనితోపాటు భూమిలో ఉండే మిత్రపురుగులు మరణిస్తాయని దీనితో భూమికి నష్టంవాటిల్లే ప్రమాధం ఉన్నందున రైతులు కాల్చకుండా ఎరువుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బాస్కర్,రైతులు గుండ్ల ఎల్లయ్య,నాయిని కోమలత తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

*కురవి,నవంబర్18,ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురైన చెక్కులను లబ్ధిదారులకు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ మేరకు లబ్ధిదారులైన గుగులోతు అచ్చమ్మకు రూ.60వేలు, సూర్యతండాకు చెందిన తేజావత్ జుగ్లికి రూ.26,500, అజ్మీర జ్యోతికి రూ.25వేల చొప్పున చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వారి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, బండి మల్లయ్య, స్వామి, శంకర్, గాంధీ, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

*బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:*

బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ వెనిగళ్ల రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం పట్టణంలోని అన్నాక్యాంటిన్‌లో అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. హైద్రాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. అదేవిధంగా ఆంద్రప్రదేశ్‌లోని ఏలూరు, బాపట్ల జిల్లాల్లో వృద్ధాశ్రమాలకు సహాయం అందించడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

*కొత్తగూడ నవంబర్ 18 ప్రభాతవార్త :*

ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నవంబర్ 19న చలో హనుమకొండ ఇట్టి సభకు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొంటారు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఏడాది సందర్భంగా ఇందిరాగాంధీ మహిళా శక్తి ప్రజా పాలన విజయోత్సవ సభకు అత్యధిక మహిళలను తరలించాలి కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 కి సంవత్సరం పూర్తి అవుతున్న శుభ శుభసందర్భంగా విజయోత్సవ సంబరాలు హనుమకొండలో ఘనంగా జరగనున్నాయి మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి ప్రతి మహిళను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బహిరంగ సభ హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రజాపాలన లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతి



మహిళను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేయాలని, ఆకాంక్షతో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు రూపొందించడం జరిగుతుందని,డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అమ్మ సోనియామ్మ వారి జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద నిరుపేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఉత్తర్వులు జారీ చేశారాని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు నాయకులు పాల్గొన్నారు.




## ఇందిరా గాంధీ మహిళ శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

*గంగారాం నవంబర్ 18ప్రభాతవార*

గంగారం మండలం నుండి ప్రాణ సామానులైన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మంగళవారం రోజునా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క గారి సూచనల మేరకు మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా హన్మకొండ



సుబేదారి ఆర్ట్స అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే 10 నెలల ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, వచేస్తున్న సందర్భంగా గంగారాం మండలం నుండి భారీగా తరలి రావాలని గంగారాం మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, మాజీ,జపిటీసీ ఈసం రామా, మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు,వైస్ ఎంపిపి,మూడీగా విరభద్రపోతయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# గూడూరులో గిరిజనేతరులకు రక్షణ కల్పించాలి

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన గిరిజనేతరులకు రక్షణ కల్పించాలని, గిరిజనులతో పాటు సమాన హక్కులు కల్పించాలని ధర్మయుద్ధ కమిటీ కన్వీనర్ కత్తి స్వామి, కోకన్వీనర్లు మెరెడ్డి సురేందర్, నూకల ఉపేందర్, పాండవుల మల్లయ్య, పడాల నాగరాజు, ఉపేందర్‌లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రమిశ్రాకు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. మండలంలోని గూడూరు, అయోధ్యాపురం, గాజులగట్టు గ్రామాలను ఏ సంవత్సరంలో షెడ్యూలు గ్రామాలుగా ఏర్పాటు చేసారో, షెడ్యూలు ప్రాంతాల భూమి బదిలీ నిషేధ చట్టం 1959 ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏయే గ్రామాలు షెడ్యూలు గ్రామాలుగా గుర్తించబడినాయో, 1950 గెజిట్ ప్రకారం ఏయే గ్రామాలు షెడ్యూలు గ్రామాలుగా ఉన్నాయో తమకు లిఖిత



పూర్వకంగా వివరాలు అందజేయాలని కూడా ఈ సందర్భంగా ఐటిడిఎలో సమాచార హక్కు చట్టం క్రింద ధరఖాస్తు చేసినట్లు వారు తెలిపారు.

## విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శిగా తిరుపతి

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా గూడూరుకు చెందిన రుద్ర తిరుపతి నియామకమయ్యారు. ఈమేరకు విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార ్యదర్శి అబ్బూరి వినోద్‌కుమార్‌రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తిరుపతి తెలిపారు. మహబూ బాబాద లో సోమవారం జరిగిన జిల్లాస్థాయి సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి కొత్తగా జిల్లా కమిటీని ఏర్పాటు చేసారని, తనను రెండవసారి జిల్లా కార్యదర్శిగా నియమించారని తిరుపతి తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# సాయిబాబా గుడికి పద్నాలుగేళ్లు

## నేడు వార్షికోత్సవ వేడుక

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

గూడూరులోని షిరిడి సాయిబాబా మందిరంలో ఈనెల 19న భక్తుల సందడి నెలకొననుంది. సాయిబాబా భక్తుల సహాయ సహకారాలతో ఇక్కడ మందిరం నిర్మించి పదా ్నలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పదిహేనేళ్ల క్రితం ఇక్కడ విధులు నిర్వహించిన కొంతమంది పోలీసు అధికారుల ఆలోచనకు రూపంగా నిలిచిన ఈ షిరిడి సాయినాధుని మందిరంలో బాబా విగ్రహప్రతిష్ట జరిగిన మరుసటి సంవత్సరం నుండి ప్రతియేటా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతిరోజు నాలుగు హారతులతో సాయిబాబాకు అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవ ఆనవాయితీలో భాగంగా ఈనెల 19 ఆ వేడుక నిర్వహిస్తుండగా ఆరోజు చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రకటించింది. బాబా మందిరంలో మంగళవారం ఉదయం 5.30 గంటలకే సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభించి తొలుత కాగడ హారతి, ఆ తర్వాత నిత్య పూజతో పాటు సాయినాధుని మూలవిరాట్‌కు భక్తుల చేతుల మీదుగా పాలాభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా విశిష్ట దర్శనం ఆ తర్వాత మధ్యాహ్న హారతి ఇచ్చి



తీర్థప్రసాద వితరణ చేపడతారు. కార ్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలుపుతూ కరపత్రాల ద్వారా ప్రచారం చేసారు

# ఏపూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

*గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని ఏపూరు గ్రామంలో మంగళవారం హైదరాబాద్‌కు చెందిన లయన్స్‌క్లబ్ షెపర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఏపూరు పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు న్యూట్రీషన్ కిట్స్ పంపిణి చేసారు. కాగా తమ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు పట్ల ఏపూరుకు చెందిన ఎస్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు రొయ్యూ ్యరు సురేష్, దారావత్ రెడ్డి, మాజీ సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ బయ్య మల్లేష్‌తో పాటు పలువురు పాల్గొన్నట్లు రామన్ననాయక్ తెలిపారు.



## హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా కృష్ణ

*కేసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన మారగాని కృష్ణ నియామకమయ్యారు. ఈమేర కు రాష్ట్ర న్యాయ సంబంధాల శాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి నియామక ఉత్తర్వులు జారీ చేసారు. నగరంలోని బాదంగ ్పేట్, షాద్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లకు హైకోర్టు న్యాయ ్వాదిగా ఆయన వ్యవహరించనున్నట్లు ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారు. స్టేషన్‌కు చెందిన మారగాని కృష్ణ 2005 నుండి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన నియామకం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.



# విఆర్వో కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రంకు చెందిన విఆర్ఓ భిక్షపతి తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ మంగళవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుధాకర్, రాజు, వెంకట్, మల్లయ్య, రజని, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షకు 2366మంది గైర్హాజరు

**పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షకు 2366మంది గైర్హాజరైనట్లు తెలిపారు. సోమవారం గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని జనగామ మున్సిపాలిటీలో రెండవ రోజు గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పర్యటించి ధర్మకంచలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెహ్రూపార్కులోని సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల హాజరు శాతంను అడిగి తెలుసుకున్నారు. ధర్మకంచలోని కళాశాలలో 240మందికి గాను 67మంది గైర్హాజరు కగా, 173మంది పరీక్షలకు హాజరయ్యారని, అదేవిధంగా సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో 336మందికి గాను 97మంది గైర్హాజరు కాగా 239మంది పరీక్షకు హాజరైనట్లు వివరించారు. మొత్తంగా గ్రూప్-3 పరీక్షకు 5446మంది హాజరుకావాల్సి ఉండగా 2366మంది గైర్హాజరు కాగా, 3080మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. అనంతరం వైద్యశిబిరంను సందర్శించి పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరును విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో గోపీరాం, హౌసింగ్ ఈఈ దామోదర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మాధవిలత, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పావనికుమారి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎ. డి మన్యంకొండ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో ములుగు జిల్లా మొదటి స్థానం (87.1) శాతం

**సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు**

**ములుగు, నవంబర్ 19, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా,మండల,గ్రామ అధికారులను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో రాష్ట్రములోనే ములుగు జిల్లా 87.1 మొదటి స్థానం లో ఉంచినందుకు గాను జిల్లా కలెక్టర్ జిల్లా,మండల, గ్రామ అధికారులను సర్వే లో భాగస్వాములుగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దేశ చరిత్రలోనే అపూర్వమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ సమాజపు సంక్లిష్టతకు, మౌలిక సమస్యలకు అద్దం పట్టేలా ఈ సర్వే జరుగుతుంది అని సమగ్ర కుటుంబ సర్వే ఇచ్చిన వాస్తవిక అంచనాలు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశన చేయడమే కాదు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలకమైన సూక్ష్మస్థాయి ప్రణాళికా రచనకు దోహదపడేవిగా ఉంటాయి. అని నూతన రాష్ట్రంలో ప్రజలు ప్రధానంగా భూమి, నీరు, నీడ, ఉపాధుల కోసం తపిస్తున్నారని సర్వే నిగ్గు తెలుస్తుంది ఆ లక్ష్యాలను సాధనకు అన్ని వర్గాలను కలుపుకొని సమష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు పిలుపునిచ్చారు.

# హన్మకొండలో బీఆర్ఎస్ మెగా ప్రెస్ మీట్...

**మాజీ మంత్రి, ఎమ్ ఎల్ ఏ లు ఒక్కొక్కరు ఒక్కో సబ్జెక్టు...**

**మధ్యలోనే మైకులు తీసేసిన వైనం..**




**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పార్టీ మాజీ మంత్రి, ఎమ్ ఎల్ ఏ లు మెగా ప్రెస్ మీట్ సోమవారం ఉదయం నిర్వహించారు. ఒక్కో ఎమ్ ఎల్ ఏ ఒక్కో సబ్జెక్టు తీసుకొని మాట్లాడారు. ప్రెస్ మీట్ మొత్తం దాదాపు 2 గంటలు కొనసాగడం తో మధ్యలో వీడియో జర్నలిస్టు లు వారి వారి మైకులు తీసుకొని బయటికి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించారు.ముందుగా ఆయన మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు కు ముగ్గురు ముఖ్య మంత్రులు 300 గజాల స్థలం ఇవ్వడానికి వెనకాడరు. కేసీఆర్ ఏకంగా ఆయన పేరుతో కాళోజీ కల క్షేత్రం ఏర్పాటు చేసినట్టు చెప్పారు.దానికి రేవంత్ రెడ్డి ప్రారంభించడం ఆయన ఆత్మ శోభిస్తది అని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన పొన్నం ప్రభాకర్ అయినా ప్రారంభిస్తే బాగుంటుందని కాంగ్రెస్కు సలహా ఇచ్చారు. కాళోజి కళాక్షేత్రానికి 90 నిధులు టిఆర్ఎస్ పార్టీ ఇచ్చి పూర్తి చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రంగులు వేసి తన ఖాతాలో వేసుకుని ప్రయత్నం చేస్తుందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలు చేసి గెలిచారన్నారు. మహిళలకు 2500, తులం బంగారం, విద్యార్థిలకు స్కూటీలు ఎక్కడికి పోయావని ఆయన ప్రశ్నించాడు. ఇలా ఎన్నో అబద్ధపు వాగ్దానాలు చేసి దద్దెనెక్కినట్టు ఆయనే తెలిపారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో తలపెట్టిన విజయోత్సవ దేనికోసం, ఏమి సాధించావని, సంబరాలు జరుపుకుంటున్నావని ఆయన ప్రశ్నించారు. రైతులు చనిపోవడం, మహిళలపై అత్యాచారాలు ,ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు జరిగాయని విజయోత్సవ జరుపుకుంటున్నావని ఆయన ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ టెక్స్టైల్ పార్కు టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే నెలకు ఇవ్వడం జరిగింది అన్నారు. దానిగాను ఎంతో వ్యాపారాలు పెట్టి కెసిఆర్ ప్రారంభించడం తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ చెప్పి గద్దెనెక్కినట్టు ఆయన దుయ్యబట్టారు. రుణమాఫీ విషయంలో చెప్పిన లెక్కలకు సగం కూడా చెల్లించలేదని ఆయన ప్రశ్నించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య మాట్లాడుతూ మాత్రమే మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం వాళ్ళనే వ్యవసాయ అభివృద్ధి చెంది రైతులు సంతోషంగా ఉన్నారు అన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వాళ్ళని తండాలు గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చెందారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడు ఎంజీఎం స్థానంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం కేవలం బి.ఆర్.వల్ల అయిందన్నారు. చేనేతల గురించి పట్టించుకున్నది కేవలం బీరస్ పార్టీ అన్నారు. రెండు గంటలపాటు జరిగిన టిఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్ లో ఒక్కో మంత్రి, ఒక్కో ఎమ్మెల్యే మాట్లాడడం పై విలేకరు అసహన వ్యక్తం చేశారు. ఏకంగా వీడియో జర్న లిస్టులు తమ తమ మైకులు తీసివేయడం బి ఆర్ ఎస్ శ్రేణుల్లో కొంత సందిగ్దం ఏర్పడింది. చివరిగా టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని అందరు కలిసి చెప్పారు.

# ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**డీన్ ఫ్యాకల్టీ ఫార్మసీ ఆచార్య గాదె సమ్మయ్య**




**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :**

బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఫామ్ డి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని డీన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కేయూ ఆచార్య గాదె సమ్మయ్య అన్నారు. సహస్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ హన్మకొండ 2024-25విద్యాసంవత్సరంలో కొత్తగా వచ్చిన బీఫార్మసీ, ఫార్మా డీ కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి డీన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ కేయూ ఆచార్య గాదె సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఫార్మసీ, ఫార్మ్‌డీ కోర్సు పూర్తి చేసిన తరువాత వివిధ అవకాశాలు, కెరీర్ ఎంపికలపై ఆయన హైలెట్ చేశారు. బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఫామ్ డి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెగ్యులేటరీ అఫైర్స్, ఫార్మాకో విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్, మ్యానుఫ్యాక్చర్ కెమిస్ట్‌గా మెడికల్ కోడింగ్‌లో ఫార్మాకో విజిలెన్స్ కెమిస్ట్‌గా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిని సత్కరించారు. డా.తిప్పని ప్రొ.గన్ను ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ సరైన సమన్వయం, డిజిటల్ కనెక్టివిటీ, ఖచ్చితమైన ప్రణాళికతో తన ఉనికిని చాటుకున్నారు. హెచ్ఓడిలు తరగతి ఉపాధ్యాయులు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీఎం సభ సందర్భంగా ప్రయాణికులు ఇక్కట్లు

**బస్సుల కోసం హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికుల పడి గాపులు**

**ప్రభాతవార్త, బాలసముద్రం :**

మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపో నుండి సీఎం సభకు ఆర్టీసీ బస్సులను ముందస్తుగా ఏర్పాటు చేసే సన్నాహాల్లో భాగంగా బస్సుల కొరత ఏర్పడడంతో హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి డిపో నుండి బహిరంగ సభకు ముందస్తుగా బస్సులు ఏర్పాటు చేయడం కోసం





ఆర్టీసీ అధికారులు నిమగ్నం అవ్వడంతో ప్రయాణికుల ఇబ్బంది స్పష్టంగా కనిపిస్తోంది.

మంగళవారం జరిగే బహిరంగ సభకు డిపోల వారీగా హన్మకొండ డిపో నుండి 81 బస్సులు, వరంగల్ 1 నుండి 36 బస్సులు, వరంగల్ 2 నుండి 44 బస్సులు, జనగాం నుండి 80 బస్సులు, తొర్రూర్ నుండి 65 బస్సులు, పరకాల నుండి 45, బస్సులు భూపాలపల్లి నుండి 52 బస్సులు, నర్సంపేట నుండి 68 బస్సులు మహబూబాబాద్ నుండి 40 బస్సులు సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల బస్టాండ్లో రేపు ప్రయాణికులకు బస్సుల కొరత తీవ్రంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.